Sweken
WE ARE HIRING !!
➢ NET Developers
➢ Data Entry
INTERESTED CANDIDATES PLEASE SEND YOUR RESUME TO MAIL: careers@sweken.com PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 156 విశాఖపట్నం, 01 ఏప్రిల్ 2025 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

సుహృద్భావానికి ప్రతీక రంజాన్

తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వేడుకలు

విశాఖపట్నం, విశాఖ సమాచారమ్: రంజాన్ పర్వదినాన్ని మన దేశంలోనే కాదు సోమవారం ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సోమవారం తెల్లవారు జామునే ముస్లింలు సమీప మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పలు చోట్ల హిందువులు కూడా రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, విశాఖలో ఘనంగా రంజాన్ వేడుకలు సోమవారం నిర్వహించారు. పవిత్రతకు, సుహృద్భావానికి, ప్రేమ, సేవా భావానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఎంపీకీ కాలనీ అల్ మదీనా మజీద్ ముఫ్తీ ఇమామ్ అబ్దుల్ ఖయూం పేర్కొన్నారు. ఈ మసీదులో ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ... (మిగతా 2లో)

అనకాపల్లి - అచ్యుతాపురం రహదారి విస్తరణ పనులకు శ్రీకారం

- రూ.347 కోట్ల వ్యయంతో రెండేళ్లలో పూర్తిచేసే విధంగా ప్రణాళికలు
- పారిశ్రామిక సముదాయాలకు కనెక్టివిటీ పెంపులో కీలకపాత్ర
- యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

విశాఖపట్నం, విశాఖ సమాచారమ్: అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు సుమారు 14కి.మీ.ల పొడవైన రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో ఈ ప్రాంత ప్రజలు రహదారి విస్తరణ చేపట్టాలని విన్నవించారు. అనాడు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం డబుల్ రోడ్డుగా ఉన్న ఈ రహదారిని రూ.347 కోట్ల ఆసియా డెవలప్ మెంట్ బ్యాంక్ (ఎడిబి) ఆర్థికసాయంతో 4లైన్ల రహదారిగా విస్తరించనున్నారు. రెండేళ్ల కాలవ్యవధిలో చేపట్టే ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రధానంగా అచ్యుతాపురం జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ తోపాటు ... (మిగతా 2లో)

సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతం

ఆనంద్ మహీంద్రా ప్రశంసలు

ముంబయి: ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతంగా ఉంటాయని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. అరకు కేఫ్‌లు విస్తరిస్తున్న తీరును చూసి ఆయన సంతోషిస్తారని పేర్కొన్నారు. పారిస్ కేఫ్‌ల్లోని ఎలక్ట్రానిక్ స్క్రీన్లపై అరకులోని గిరిజనుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇక్కడి కాఫీ ప్యాకేజింగ్‌ని గిరిజనుల వేషధారణ, భారత దేశంలోని వైవిధ్యమైన రంగుల స్ఫూర్తితో రూపొందించినట్లు వివరించారు. మరోవైపు ఈ నెల 29న కూడా కూడా ఆనంద్ మహీంద్రా 'ఎక్స్'లో ఆసక్తికర పోస్టు పెట్టారు. 'పారిస్‌లో మా రెండో అరకు కాఫీ స్టాల్' అంటూ వీడియో పెట్టారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందించారు. పప్పని అరకులోయ నుంచి పారిస్ నడిబొడ్డుకు 'మేడ్ ఇన్ ఏపీ' ఉత్పత్తి చేరడం, ప్రపంచవ్యాప్తంగా తగిన గుర్తింపు లభించడం స్ఫూర్తిదాయకమని సీఎం పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి లోకేశ్ హామీ

- విశాఖలో ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

విశాఖపట్నం, విశాఖ సమాచారమ్: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తన రెండో రోజు పర్యటనలో సోమవారం ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డ్యైరెక్ట్ రిక్రూట్ మెంట్ (డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ... (మిగతా 2లో)

శాస్త్రీయ సంగీతంలో ఉచిత శిక్షణ

విశాఖపట్నం, విశాఖ సమాచారమ్: డాబాగార్డెన్స్ ప్రాంతంలోని ఐ వీఎల్ శాస్త్రి సంగీత సమితి కమిటీ ఆధ్వర్యంలో సంవత్సర కాలం పాటు శాస్త్రీయ సంగీతం, అన్నమాచార్య సంకీర్తనలు, పురందరదాసు సంకీర్తనలు, వేణుగానంపై ఉచితంగా సంగీత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి పి.జగన్ మోహన్‌రావు తెలిపారు. 5 సంవత్సరాలు 50 సంవత్సరాల లోపు విద్యార్థులు, స్త్రీ, పురుషులు ఎవరైనా కులమతాలకు అతీతంగా పాల్గొనవచ్చు. నగరానికి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు అకొండి వెంకటరావు శాస్త్రీయ సంగీతంపై శిక్షణ ఇస్తారు. సంవత్సర కాలం పాటు ఉచితంగా నిర్వహిస్తున్న సంగీత శిక్షణా తరగతులలో ... (మిగతా 2లో)

ప్రధాని ప్రైవేట్ సెక్రటరీగా నిధి తివారీ

దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారిణి నిధి తివారీ నియామకమయ్యారు. కేంద్ర కేబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆమె నియామకాన్ని ఆమోదించింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీవోపీటీ) ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది.

ఇంకెవరీమె..?

వారణాసిలోని మొహముర్‌గంజ్‌కు చెందిన నిధి తివారీ.. సివిల్ సర్వీసెస్ పరీక్షలో 96వ ర్యాంక్ సాధించారు. 2014 బ్యాచ్‌కు చెందిన ఈమె గతంలో వారణాసిలో అసిస్టెంట్ కమిషనర్(వాణిజ్య పన్నులు)గా పని చేశారు. 2023 జనవరి 6 నుంచి ప్రధానమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. తొలుత 2022లో ఆమె అండర్ సెక్రటరీగా చేరారు. పీఎంవోలో చేరడానికి ముందు నిధి తివారీ విదేశాంగ ... (మిగతా 2లో)

ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనుల పరిశీలన

ఒంటిమిట్ట, విశాఖ సమాచారమ్: ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఈ నెల 5 నుంచి 15 వరకు టీటీడీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనులను టీటీడీ జేఈవో వీరబ్రహ్మం పరిశీలించారు. వైవిస్సార్ కడప జిల్లా కలెక్టర్ దా.చెరుకూరి శ్రీధర్, ఎస్పీ ఈజీ అశోక్ కుమార్‌లతో కలిసి సోమవారం కల్యాణ వేదిక ప్రాంగణాన్ని. ... (మిగతా 2లో)

టీడీపీ కార్యకర్తలకు ప్రమాదబీమా పెంపు

మంత్రి లోకేశ్

యలమంచిలి, విశాఖ సమాచారమ్: టీడీపి కార్యకర్తలకు ప్రమాదబీమా మరింత పెంచుతున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కార్యకర్తలు చిన్న చిన్న విషయాలకు కూడా అలుగుతున్నారని, చిన్నపాటి మనస్పర్థలు వచ్చాయని అలగడం సరికాదని అన్నారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గ కార్యకర్తలతో మంత్రి లోకేశ్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మన పార్టీ కార్యకర్తలు అలకలకు వెంటనే ఫుల్‌స్టాప్ పెట్టాలి. మొన్నటి ఎన్నికల్లో 58 శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చాం. మరింత ఉత్సాహంతో పని ... (మిగతా 2లో)

ఓ న్యాయవాది ఆవేదన

చట్ట విరుద్ధంగా బహిష్కరించారని బార్ అసోషియేషన్‌పై ఆరోపణ

కౌన్సిల్ తీర్మానాన్ని లెక్క చేయకుండా కోర్టుకు హాజరై ఒక అఫిడవిట్ సమర్పించిన నేరానికి ఒక సీనియర్ న్యాయవాదిని కాకినాడ బార్ అసోసియేషన్ తమ సంఘం నుండి మూడేళ్లపాటు సస్పెండ్ చేసింది. తనకు జరిగిన అన్యాయంపై న్యాయం కోసం కోర్టుకు ఆశ్రయించి అనుకూలంగా ఆదేశాలు పొందిన ఆ న్యాయవాదికి మరో విదేళ్లపాటు బహిష్కరణ శిక్షను బార్ అసోసియేషన్ విధించింది. ఆ న్యాయవాది ఆవేదనను ఆయన మాటల్లోనే చదవండి.



కాకినాడ, (విశాఖ సమాచారమ్): నా పేరు వి. జగన్నాథస్వామి. నేను కాకినాడలో 28 ఏళ్లుగా న్యాయవాద వృత్తి చేస్తున్నాను. 2019 లో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హైకోర్టు కోరుతూ కాకినాడ బార్ న్యాయవాదులు తమ విధులను బహిష్కరించాలని తీర్మానించి ఒకరోజు విధులను బహిష్కరించారు. ఆరోజు నేను కోర్టుకు హాజరై ఒక క్రిమినల్ కేసులో 'రిక్వస్ట్ లెటర్' అని రిప్రజెంటేషన్ చేశాను. అప్పటి కాకినాడ బార్ ప్రెసిడెంట్ కొటికలపూడి శ్రీనివాసరావు (అప్పటి సెక్రటరీ ఇప్పుడు జీవించి లేరు) నాకు షోకాజ్ నోటీసు ఇచ్చారు. కోర్టు విధులను బహిష్కరించాలన్న బార్ అసోసియేషన్ తీర్మానానికి విరుద్ధంగా ఎందుకు కోర్టుకు హాజరయ్యావని నా నుండి సంజాయిషీ కోరారు. సుప్రీంకోర్టు జడ్జిమెంటు ... (మిగతా 2లో)

30 లక్షల మంది అఫ్గానీయుల బహిష్కరణకు పాక్ ప్లాన్

ఇస్లామాబాద్: అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి పాక్‌లో ఉంటున్న వారిపై ఇస్లామాబాద్ కీలక నిర్ణయం తీసుకుంది. 30 లక్షల మంది అఫ్గానీయులను తమ దేశం నుంచి బహిష్కరించేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అఫ్గాన్ నుంచి శరణార్థులుగా వచ్చినవారు తమ దేశం విడిచి వెళ్లడానికి ఇచ్చిన గడువు నేటితో ముగియడంతో ఈ చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తమ దేశంలో అక్రమంగా నివసిస్తున్న అఫ్గానిస్థాన్ వాసులను , ఇతర విదేశీయులను తిరిగి పంపడానికి 2023 అక్టోబర్ నుంచి పాక్ ఈ బహిష్కరణ అస్త్రాన్ని ప్రయోగిస్తోంది. అధికారిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 1 నుంచి దేశంలో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి బహిష్కరించాల్సి ఉంది. అయితే కొన్ని కారణాల రీత్యా బహిష్కరణలను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఆ దేశ సిటిజన్ కార్డు ఉన్నవారు స్వచ్ఛందంగా ఇస్లామాబాద్‌ను వదిలి వెళ్లాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. బహిష్కరణకు గురైన వారు తిరిగి ... (మిగతా 2లో)

సుహృద్భావానికి ప్రతీక రంజాన్

(మొదటి పేజీ తరువాయి)

త్యాగాలకు, భక్తికి, పవిత్రతకు, సేవాభావానికి ప్రతీకగా ముస్లిం సోదర, సోదరీమణులు పవిత్ర రంజాన్ ను జరుపుకుంటారన్నారు. మతసామరస్యానికి ఈ రంజాన్ పండుగ చక్కటి నిర్వచనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజీ మీర్ అబ్బాస్ హుస్సేన్, ఎగ్జిల్ రహీ అబ్బాస్ రిటిర్డ్ ఆర్డీఓ ఏహెచ్. ఖాన్ యూత్ లీడర్ మదీనా తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి లోకేశ్ హామీ

(మొదటి పేజీ తరువాయి)

ఏపీఎస్ఆర్టీసీ సర్వీసుల డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించారని, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్‌తో జరిగిన అగ్రిమెంట్ అమలుచేయకపోవడంతో తమ కుటుంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్ ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేమగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేవతి రాజు విజ్ఞప్తి చేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, రెవెన్యూ డీటీగా పనిచేసి రిటిర్డ్ అయినప్పటికీ ఏఎస్ఆర్ జిల్లా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏలో పనిచేస్తూ వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్న టి.అప్పారావు, ఈశ్వర్ రావులను తొలగించి అర్హులను నియమించాలని పాడేరుకు చెందిన ఎన్.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. కాట్రాంటర్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న తాము విశాఖ పెందుర్తిలోని సుజాత నగర్ టీఎర్ లేఅవుట్ లో 150 గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని, ఆ స్థలాన్ని అబిత్ రాజు అనే వ్యక్తి దౌర్జన్యం చేసి ఆక్రమించారని ఆర్.లక్ష్మి లోకేశ్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కె.సౌజన్య అనే యువతి విజ్ఞప్తి చేశారు.

శాస్త్రీయ సంగీతంలో ఉచిత శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొనదలచినవారు 6302661211 , 8309220060 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. దరఖాస్తులను ఈనెల అరవ తేదీ రాంనగర్ మెయిన్ రోడ్డు శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో పొందగలరని సంస్థ కార్యదర్శి తెలిపారు.

ప్రధాని ప్రైవేట్ సెక్రటరీగా నిధి తివారీ

(మొదటి పేజీ తరువాయి)

మంత్రిత్వశాఖలో పని చేశారు. ఆమె నిరాయుధీకరణ, అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో బాధ్యతలు నిర్వర్తించారు. అంతర్జాతీయ సంబంధాల మెరుగుదలలో ఆమెకు ఉన్న నైపుణ్యమే పీఎంవోలో కీలకపాత్ర పోషించే స్థాయికి తీసుకొచ్చింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాలకు ఫారెన్ అండ్ సెక్యూరిటీకి చెందిన అంశాలను నేరుగా ఆయనకు నివేదించడంలో కీలకపాత్ర వహించారామె. ప్రస్తుతం డిప్యూటీ సెక్రటరీగా వ్యవహరిస్తున్న నిధి.. కొత్త బాధ్యతలను త్వరలో చేపట్టనున్నారు. అందుకు సంబంధించిన ఆదేశాలు త్వరలో వెల్లడించనున్నామని డీఓపీటీ ఒక ప్రకటనలో పేర్కొంది.

30 లక్షల మంది అఫ్గానీయుల బహిష్కరణకు పాక్ ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్‌లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. గత 18 నెలల్లో సుమారు 8వేలకు పైగా అఫ్గానిస్థాన్‌కు చెందిన వలసదారులు పాక్‌ను వీడినట్లు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం ఆ దేశంలో 3 మిలియన్ల మంది అఫ్గానిస్థాన్‌వాసులు ఆశ్రయం పొందుతున్నారని.. ఎటువంటి పత్రాలు లేకుండా చట్టవిరుద్ధంగా మరో మిలియన్ మంది ఉంటున్నారని పేర్కొన్నాయి.

శరణార్థులు గౌరవంగా తిరిగి రావాలి..

తమ పౌరులను బహిష్కరించడానికి పాక్ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో అఫ్గానిస్థాన్ శరణార్థుల మంత్రిత్వ శాఖ ప్రతినిధి అబ్దుల్ ముతాలిబ్ కీలక ప్రకటన చేశారు. శరణార్థులు గౌరవంగా తమ దేశానికి తిరిగి రావాలని తాలిబన్ ప్రభుత్వం కోరుకుంటుందని పేర్కొన్నారు. తాలిబన్ ప్రభుత్వానికి, అక్కరాజ్య సమితికి ఎటువంటి సహకారం ఇవ్వకుండా పాక్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన విమర్శించారు.

టీడీపీ కార్యకర్తలకు ప్రమాదబీమా పెంపు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలి. చిన్న కుటుంబంలోనే గొడవలు ఉంటాయి. ఇంత పెద్ద పార్టీలో ఉండవా. మీ సమస్యలు పరిష్కారం కాకుంటే ఇన్‌ఛార్జి మంత్రులను కలవండి. గ్రామంలోని చిన్న సమస్యలు కూడా నాకు తీసుకొచ్చి ఇస్తున్నారు. గ్రామస్థాయి సమస్యలను తహశీల్దార్, వీఆర్‌వోలు పరిష్కరించాలి. కార్యకర్తలు సొంతకాళ్లపై నిలబడాలని చంద్రబాబు అంటారు. వారికి ఉపాధి కల్పించాలని నిత్యం చెబుతుంటారు. వైసీపీ పాలనలో మనల్ని అడుగడుగున అడ్డుకున్నారు. అందరు నేతలు, కార్యకర్తలు కూటమి ధర్మం పాటించాల్సిందే. అన్ని రంగాల్లో తెలుగువాళ్లు నెంబర్‌వన్‌గా ఉండాలనేదే మన లక్ష్యం" అని లోకేశ్ తెలిపారు.

బహుభాషల అధ్యయనం ఎంతో మేలు

సిలికానాంధ్ర ఉగాది వేడుకల్లో యార్లగడ్డ

కాలిఫోర్నియా, విశాఖ సమాచారమ్: విభిన్న భాషలు నేర్చుకోవడం వ్యక్తిగతంగా ఎంతో ప్రయోజనకరమని, దానివల్ల భాషకు ప్రత్యేకమైన ప్రయోజనం ఉండబోదని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. అమెరికా బే ఏరియాలో సిలికానాంధ్ర నిర్వహించిన ఉగాది వేడుకల్లో యార్లగడ్డ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన త్రిభాషా సూత్రం జాతీయ ఐక్యతకు సహాయ పడుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ ప్రతిపాదనలో హిందీని తప్పనిసరి చేయలేదని, అయితే మాతృభాషతో పాటు మరో భారతీయ భాషను అధ్యయనాన్ని ప్రోత్సహించడమే దీని ఉద్దేశమని ఆయన స్పష్టం చేసారు. ఏ భాషను నేర్చుకోవాలనేది పూర్తిగా తల్లి దండ్రులు, విద్యార్థులు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. భారతీయ సంస్కృతి, తెలుగు సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పరిరక్షణలో ప్రవాసాంధ్రులు చేస్తున్న కృషిని లక్ష్మీప్రసాద్ ప్రశంసించారు. విదేశాల్లో నివసిస్తున్నా, తమ మూలాలను మరవకుండా, యువతరానికి తెలుగు సంస్కృతిని అందించేందుకు సిలికానాంధ్ర చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి సిలికానాంధ్ర వ్యవస్థాపకుడు కుచిభొట్ల ఆనంద్ అధ్యక్షత వహించారు. ప్రత్యేక అతిథిగా భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ రెడ్డి హాజరయ్యారు. వేడుకలలో గరికిపాటి వెంకట ప్రభాకర్ ప్రదర్శించిన స్వరరాగాపధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం అనంతరం అరిటాకు పై సంప్రదాయ తెలుగు విందు ఏర్పాటు చేసి, ఉగాది ఉత్సవాన్ని మరింత ఆసందోత్సాహభరితంగా మార్చారు.

ప్రార్థనలు చేస్తూనే 700 మంది సజీవ సమాధి

• మయన్మార్ భూవిలయం

మయన్మార్: గతవారం మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ ప్రకంపనల ధాటికి మయన్మార్‌లో భారీగా ప్రాణనష్టం సంభవించింది. తాజాగా ఈ భూవిలయానికి సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రంజాన్ శుక్రవారం వేళ ముస్లింలు ప్రార్థనలు చేస్తుండగా ఈ విపత్తు చోటు చేసుకోవడంతో.. దేవాన్నమైంగా 700 మంది శిథిలాల కింద సజీవ సమాధి అయినట్లు తెలుస్తోంది. ఈమేరకు అక్కడి ముస్లిం అగ్రనేజేషన్ సోమవారం వివరాలు వెల్లడించింది. మయన్మార్‌లోని రెండో పెద్ద నగరమైన మాండలేలో గత శుక్రవారం 7.7 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. దీంతో నగర వ్యాప్తంగా పందల సంఖ్యలో భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ ప్రకంపనల ధాటికి 60 మసీదులు తీవ్రంగా ధ్వంసమయ్యాయని స్ప్రింగ్ రివల్యూషన్ మయన్మార్ ముస్లిం నెట్‌వర్క్ కమిటీ సభ్యుడు టున్ కీ వెల్లడించారు. మధ్యాహ్నం సమయంలో ప్రార్థనలు చేస్తుండగా ఈ విపత్తు రావడంతో శిథిలాల కింద 700 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. అయితే, వీరి మరణాలను మయన్మార్ మిలిటరీ ప్రభుత్వం వెల్లడించిన మృతుల సంఖ్యలో చేర్చారా లేదా? అనేదానిపై స్పష్టత లేదు. ఈ పెను విపత్తు కారణంగా మయన్మార్‌లో మృతుల సంఖ్య ఇప్పటికే 1700 దాటినట్లు మిలిటరీ ప్రభుత్వం సోమవారం వెల్లడించింది. మరో 3400 మంది గాయపడగా.. 300 మందికి పైగా అచూకీ ఇంకా తెలియరాలేదు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, ఇప్పటికే అంతర్యుద్ధంతో కకావికలమైన మయన్మార్‌ను ఈ భూవిలయం మరింత కుదిపేసింది. ప్రకంపనల కారణంగా కమ్యూనికేషన్ వ్యవస్థ తెగిపోవడం, రహదారులు, వంతెనలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని స్థానిక అధికారులు వెల్లడించారు. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది.

అనకాపల్లి - అచ్యుతాపురం రహదారి విస్తరణ పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

రెండు మైనర్ బ్రిడ్జిలు, 47 కల్వర్టులు నిర్మిస్తారు. ఈ ప్రాంతం విశాఖ-చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ , జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ, స్పెషల్ ఎకనమిక్ జోన్ లో భాగంగా రాంబిల్లి, అచ్యుతపురం, పరవాడ వద్ద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక సమూహాలకు దగ్గరగా ఉంది. దీంతో భవిష్యత్ ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈరోడ్డు విస్తరణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ రోడ్డు విస్తరణ ప్రాజెక్ట్ రోడ్డు అనకాపల్లి నుమీపంలోని ఎన్‌హెచ్16 జంక్షన్ వద్ద ప్రారంభమై అచ్యుతాపురం వద్ద ముగుస్తుంది. ఈ రహదారి పారిపాలెం రోడ్డు, పూడిమడక రోడ్డు వెంబడి నివాసాలు, పారిశ్రామిక సంస్థలు, మత్స్యకార గ్రామాలకు ప్రధాన కనెక్టివిటీని అందిస్తుంది. ఇది అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో 5595.47 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్న ఏపీ సెజ్‌కు ప్రధాన కనెక్టివిటీని అందిస్తుంది. అనకాపల్లి సమీపాన సక్కుపల్లి వద్ద ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1.4లక్షల కోట్లతో కొత్తగా నిర్మించతలపెట్టిన స్టీల్ ప్లాంట్ కు కూడా కనెక్టివిటీని సులభతరం చేస్తుంది. ఈ రహదారి ఏపీ సెజ్, 180 పరిశ్రమల చుట్టూ ఉన్న ఇతర కీలక పారిశ్రామిక ప్రాంతాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతిరోజూ లక్ష కంటే ఎక్కువ మంది ఉద్యోగుల రోజువారీ రాకపోకలను సులభతరం చేస్తుంది. అచ్యుతాపురం, మునగపాక, అనకాపల్లి మండల నివాసితులకు ట్రాఫిక్ కష్టాలను తగ్గిస్తుంది. అనకాపల్లి - అచ్యుతాపురం రహదారి బరుకూగా ఉండి తరచూ రోడ్డుప్రమాదాలు జరుగుతుండటంతో రోడ్డు విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, యలమంచిలి టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వర రావు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనుల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

జేతవో పరిశీలించారు. ఈ సందర్భంగా జేతవో అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కల్యాణ వేదిక ప్రాంగణాని చేరిన జేతవో ఏప్రిల్ 11న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణ వేదిక పక్కన ఉన్న ఏఏసీ బిల్డింగ్ పనులను పరిశీలించారు. ఏప్రిల్ 11న తేదీన సీఎం చంద్రబాబు కడప ఎయిర్ పోర్ట్ నుండి ఒంటిమిట్టకు చేరుకోనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో చర్చించారు. బాకరాపేటలో పార్కింగ్ రోడ్ డైవర్షన్ మార్గాలను, భక్తులు ప్రవేశించే, నిష్క్రమణ మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాలరీలో భక్తులకు తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, సీతారాముల కళ్యాణం మొత్తపు తలంబ్రాలు ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ల ఏర్పాటు, అత్యవసర పరిస్థితుల్లో గ్యాలరీల నుండి బయటకు వచ్చేలా అత్యవసర మార్గాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణ వేదిక ప్రాంగణం చద్ద పెండిరగ్ పనులు, మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దాదాపు 2 వేల మంది పోలీసు సిబ్బందితో భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి తొక్కిసలాటకు అవకాశం లేకుండా క్షేత్ర స్థాయిలో పటిష్టంగా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడిరచారు. కల్యాణ వేదిక ప్రాంతంలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన పలు సూచనలకు తగ్గట్టుగా అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక, పోలీసు, అన్నప్రసాదాలు పంపిణీకి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జేతవో సూచించారు. అనంతరం పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ, పోలీసు, టీటీడీ అధికారుల సమావేశంలో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్‌తలు వెంకటేశ్వర్లు, మనోహర్, కడప ఆర్డీఓ జాన్ ఎర్విన్, జమ్మలమడుగు ఆర్డీఓ సాయి శ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

అవనిగడ్డ విశాఖ సమాచారమ్: కృష్ణా జిల్లా అవనిగడ్డలో సోమవారం రోడ్డు రక్తసిక్తమైంది. లారీని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో పసికందు ఉండటంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదంపై స్థానికుల నుంచి ఆరా తీశారు. అతివేగమే ప్రమాదానికి కారణమని అంచనా వేశారు. ప్రమాదానికి కారణమైన లారీని, కారును పక్కకు తీశారు. ఈ ఘటనతో రోడ్డుపై భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేశారు. మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓ న్యాయవాది ఆవేదన

(మొదటి పేజీ తరువాయి)

(హరేష్ ఉప్పల్ వెర్సస్ యూనియన్ ఆఫ్ ఇండియా), ఏఐఆర్ 2003 ఎస్సీ739) ప్రకారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించరాదు. తమ నిరసనలను నల్ల బ్యాడ్జీలు ధరించడం ద్వారా, మీడియా తదితర పద్ధతులలో మాత్రమే తెలియజేయాలి. అత్యవసర పరిస్థితులలో జిల్లా జడ్జి అనుమతితో ఒక్కు రోజు మాత్రమే విధులు బహిష్కరించాలి. ఒక వేళ కోర్టు విధులను బహిష్కరించిన సమయంలో ఎవరైనా న్యాయవాది కోర్టుకు హాజరైనా ఆ న్యాయవాది బార్ అసోసియేషన్ సంజాయిషీ కోరడం కాని, మరే ఇతర చర్యలు తీసుకునే హక్కు లేదు. న్యాయవాదులకు కోర్టు విధులను బహిష్కరించే హక్కు లేదని పలు సందర్భాలలో గౌరవ సుప్రీంకోర్టు గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తెలియజేశాయి. అప్పటి ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈ విషయాన్ని విచారణ చేయమని న్యాయవాదులు అయ్యగారి వెంకటేష్, జి. మోహన మురళి (3వ సభ్యుడు వృతిపెంబరు)తో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. వీరు ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా తప్పుడు రిపోర్టును ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఇచ్చారు.

బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నాకు ఇచ్చిన షోకాజ్ నోటీసుకు సమాధానము ఇస్తూ సుప్రీంకోర్టు జడ్జిమెంటు కాపీని జతపరిచాను. అయినా సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరిస్తూ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నన్ను బార్ అసోసియేషన్ నుండి మూడేళ్లు సస్పెండ్ చేసింది. నేను ఈ సస్పెన్షన్ ను ప్రశ్నిస్తూ కాకినాడ 6వ అదనపు జిల్లా కోర్టులో ఎస్.ఓ.పి. 6/19 దాఖలు చేశాను. సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరిస్తూ తాము కోర్టు విధులను బహిష్కరించడం, నన్ను బార్ నుండి సస్పెండ్ చేయడద చట్ట సమ్మతేకం కాదని బార్ అసోసియేషన్ తరఫున ప్రెసిడెంటు శ్రీనివాసరావు, అప్పటి సెక్రటరీ వితండ వాదన కోర్టులో చేరాయి. నేను అసత్యపదజాలంతో దూషించినట్లు కోర్టులో తప్పుడు సాక్షం చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు మాకు తెల్సేదని, సుప్రీంకోర్టు తీర్పు కన్నా మా నిర్ణయమే మాకు ముఖ్యమని, మేము చెప్పినదే వేదం అనే విధంగా కాకినాడ బార్లో కొందరు న్యాయవాదులు వ్యవహరిస్తున్నారు.

కాకినాడ బార్ అసోసియేషన్లో రాజకీయుల కారణంగా, పక్షపాత బుద్ధితో కేవలం నన్ను మాత్రమే సస్పెండ్ చేశారు. ఇటువంటి సంఘటన రాష్ట్రంలో ఇతర బార్ అసోసియేషన్లలో జరిగిన దాఖలాలు లేవు. పూర్తి వివరాల అనంతరం నన్ను కాకినాడ బార్ అసోసియేషన్ నుంచి సస్పెండ్ చేయడం చట్టవిరుద్ధమని ఇబేవల కాకినాడ 6వ జిల్లా కోర్టు జడ్జి తీర్పునిచ్చారు. 2024లో ల్యాండ్ ట్రిబిలింగ్ యాక్ట్‌కు వ్యతిరేకంగా కాకినాడ బార్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించినప్పుడు, నేను నా క్లయింటు తరపున కోర్టు ఎదుట హాజరై ఒక ఇంజెక్షన్ దావా దాఖలు చేసాను. బార్ ప్రెసిడెంటు ముత్తింటి వెళ్ళత్తురావు, సెక్రటరీ చెక్కా శ్రీనివాస్ లతో కూడిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరిస్తూ నన్ను బబేష్ బార్ నుండి సస్పెండ్ చేసింది. 6వ జిల్లా కోర్టు వారు నా సస్పెన్షన్ ఉత్తర్వులు తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ఆర్డర్ ఇచ్చినా ఎగ్జిక్యూటివ్ కమిటీ గౌరవించలేదు. నేను ప్రెసిడెంటు, సెక్రటరీలపై ఇంజక్షన్ పటిషేషన్ పిటీషన్ దాఖలు చేశాను. నేను ప్రెసిడెంటు, సెక్రటరీ ఇతర సభ్యులపై సివిల్ దావా (ఓ.ఎస్.586/2024), క్రిమినల్ డిపమేషన్ కేసు (ఎస్.ఆర్. 112/25), హైకోర్టులో కంటిన్స్ కేసు (ఎస్.ఆర్.47463) దాఖలు చేశాను.

జిరాక్స్ షాప్ నిర్వాహకుడికి రూ.36.19 లక్షల జీఎస్టీ

శ్రీకాకుళం, విశాఖ సమాచారమ్: చిన్న జిరాక్స్ షాప్ నిర్వాహకుడు రూ.36.13 లక్షల జీఎస్టీ చెల్లించాలని అధికారులు నోటీసులు పంపారు. అది చూసి అందోళన చెందిన వారిని బాధితుడు అధికారులను సంప్రదించారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం భరణికం గ్రామానికి చెందిన ఎ.హరికృష్ణ.. అదే మండలంలోని వెంకటాపురంలో జిరాక్స్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఇటీవల ఆయనకు ఒంగోలు వాణిజ్య పన్నులశాఖ కార్యాలయం నుంచి ఓ నోటీసు వచ్చింది. అందులో.. 'మీరు ఒంగోలులో నడిపిన హనుమాన్ ట్రేడర్స్‌కు సంబంధించి రూ.36.19 లక్షల జీఎస్టీ బకాయిలున్నాయి. తక్షణం చెల్లించకపోతే మీ పేరు మీదున్న 15 సెంట్ల స్థలాన్ని బహిరంగ వేలం వేస్తాం' అని ఉంది. కంగుతిన్న బాధితుడు శ్రీకాకుళంలోని పన్నులశాఖ కార్యాలయ అధికారులకు విషయం చెప్పారు. హరికృష్ణ పేరు మీద ఒంగోలులో 2018లో తుక్కు వ్యాపారం చేసేందుకు హనుమాన్ ట్రేడర్స్ పేరుతో జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేశారని, దాన్ని 2019లో మూసివేశారని అధికారులు గుర్తించారు. బాధితుడు 2008 నుంచి 2015 వరకు ఒంగోలులోని ఓ బార్ అండ్ రెస్టారెంట్లో చిరుద్యోగిగా పని చేసినట్లు తెలుసుకొని.. అప్పుడు ఆయన్నుంచి తీసుకున్న వివరాలతో వ్యాపార సంస్థను నెలకొల్పి, ఉద్దేశపూర్వకంగానే పన్ను ఎగ్గొట్టారని భావిస్తున్నారు. విషయం ఒంగోలు పన్నులశాఖ అధికారులకు తెలియజేశామని, విచారణ చేపట్టామని జిల్లా సహాయ కమిషనర్ రాణీమోహన్ తెలిపారు.

పరారీలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి

మరోసారి పోలీసుల నోటీసులు

హైదరాబాద్: మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరారీలో ఉన్నారు. ఆయన ఆచూకీ కోసం హైదరాబాద్‌లో నెల్లూరు పోలీసులు వెతుకుతున్నారు. నగరంలోని ఆయన 3 ఇళ్ల వద్దకు పోలీసులు వెళ్లారు. ఇంట్లో ఆయన లేకపోవడంతో బంధువులకు నోటీసులు ఇచ్చారు. ఏప్రిల్ 1న ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. అక్రమ మైనింగ్, రవాణాకు పాల్పడ్డారంటూ పొదలకూరు పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాలు వినియోగించారని ఆరోపణలున్నాయి. ఈ కేసులో సోమవారం విచారణకు ఆయన రాకపోవడంతో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. ఏప్రిల్ 1న హాజరు కాకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఆదివారం నెల్లూరులోని ఇళ్లలోనూ కాకాణి ఆచూకీ లభించలేదు. దీంతో అక్కడి ఇంటి గోడకు నోటీసులు అంటించారు.

జాబ్ మేళా ద్వారా 172 మందికి ఉద్యోగాలు

అనకాపల్లి,కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- బ్యూరో:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా వివిధ ట్రైనింగ్ కార్యక్రమాలు మరియు మెగా జాబ్ మేళాలను నిర్వహించటం వలన స్థానిక నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని శాసనసభ్యులు బందారు సత్యనారాయణ మూర్తి తెలిపారు. శనివారం కె. కోటపాడు లోగల శ్రీ అయ్యన్న డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని వారికి నచ్చిన కంపెనీకి ఇంటర్వ్యూకు హాజరై, ఉద్యోగం పొందాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్థానికంగానే కాకుండా ఎక్కడ జాబ్ వస్తే అక్కడ జాయిన్ అయి ఆ ఆదాయంతో కుటుంబాన్ని తీర్చిదిద్ద గలరని నిరుద్యోగ యువకులను ఉద్దేశించి తెలిపారు. ఈరోజు జరిగినటువంటి ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ఉద్యోగం రాకపోయినా నిరాశ చెందవద్దని, ఈరోజు నిర్వహించిన ఇంటర్వ్యూ అనుభవంతో భవిష్యత్తులో మంచి ఉద్యోగం పొందుటకు అవకాశం కలదని తెలిపారు. లారస్ కంపెనీలో కొన్ని ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని తెలియ చేశారని దానికి సంబంధించి ఎవరైనా బయోడేటాలు ఇవ్వగలిగితే వాళ్ళకి ఆ కంపెనీ లో ఇంటర్వ్యూ ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గోవిందరావు మాట్లాడుతూ ఈరోజు జరిగినటువంటి జాబ్ మేళాకు సుమారుగా 18 బహుళ జాతీయ కంపెనీలు హాజరయ్యాయని అలాగే 1300 ఖాళీలు వివిధ కంపెనీలో ఉన్నాయని మరియు ఈరోజు జరుగుతున్నట్లు ఈ జాబ్ మేళాకు 10వ తరగతి నుండి పీజీ వరకు అలాగే ఐటి, డిప్లమా, బీటెక్, బి బి ఏ, ఎం బి ఏ, బి ఏ, బీకాం, బీఎస్సీ కి సంబంధించి ప్రతి ఒక్క నిరుద్యోగి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానికంగా కానీ మరియు ఇతర ప్రదేశాల్లో కూడా ఉద్యోగ అవకాశం పొందినటువంటి వారు నియామకం పత్రం తీసుకున్న ప్రతి వ్యక్తి ఆ కంపెనీలో జాయిన్ అవ్వాలని, అది దూరమా దగ్గర అని చూడకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.

ఈ రోజు జాబ్ మేళాలో 18 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొని 425 మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరుకాగా 172 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కావటం జరిగిందని, సుమారు 70 మందికి ఉద్యోగ మేళా నిర్వహించిన చోటే ఉద్యోగ నియామక పత్రాలు అందచేయం జరిగిందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలేజీ కారస్పాండెంట్ ఖాసీం, కంపెనీల ప్రతినిధులు, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- మండలంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు మండలంలో 17 పంచాయతీ కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ వేడుకలు ఘనంగా జెండా సు ఆవిష్కరించారు.

జి.మాడుగుల లో ఎంపిపి. ఎ.ఎల్ అప్పలరాజు, ఎస్ చిట్టిబాబు, వంత ల కొండలరావు, కె కళ్యాణం నాగబ్బాయి రామరాజు గదుతురు లో మాజీ ఎంపీటీసీ కె. పద్మ సర్పంచ్ కె. అప్పలమ్మ మాజీ ఎంపీటీసీ యమ్. అప్పారావు బీరం పంచాయతీ. అసర్టీ లో సర్పంచ్ లు మాధుల రత్నకుమారి తల్లే సూరిబాబు పంచాయతీలలో సర్పంచులు ఎంపిటిసి సభ్యులు నాయకులు జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు.

నాదెండ్ల మనోహర్‌కి ఘన స్వాగతం పలికిన జనసేన పార్టీ శ్రేణులు

- సీతంపేట కార్యాలయానికి భారీగా తరలివచ్చిన జనసైనికులు, వీర మహిళలు
- పార్టీ శ్రేణులతో కాసేపు ముచ్చటించిన మంత్రివర్యులు మనోహర్
- కోలాహలంగా మారిన జనసేన పార్టీ నగర కార్యాలయం
- జీవీఎంసీ కార్పొరేటర్ల తో ప్రత్యేక సమావేశం నిర్వహించిన మంత్రివర్యులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- సోమవారం సీతంపేటలో గల విశాఖ జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు మరియు పార్టీ ఏపీసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్‌కి జనసేన పార్టీ నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాలు మేరకు జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ నియోజకవర్గాల నుంచి జనసేన పార్టీ శ్రేణులు భారీగా తరలి రావడంతో సీతంపేట పార్టీ కార్యాలయం కోలాహలంగా మారింది కార్యక్రమంలో మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ నియోజకవర్గ నియోజకవర్గం పార్టీ కార్యాలయం ఏర్పడిన పత్రికా సమావేశంలో పలు అంశాలపై ప్రస్తావించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, రాష్ట్ర చైర్మన్లు, రీజనల్ కోఆర్డినేటర్లు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వివిధ విభాగాల జనసేన పార్టీ శ్రేణులు ,వీర మహిళలు పాల్గొన్నారు.

మహిళ దుశ్చర్య: 19 లక్షల ఆస్తి నష్టం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- జీవీఎంసీలో విధులు నిర్వహిస్తున్న భరత్ , బర్మా క్యాంపు ప్రాంతానికి చెందిన ఒక మహిళను ప్రేమ పేరుతో నమ్మించి మోసం చేశాడన్న కోపంతో ఆ యువతి అతని పై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతో ఇబీవల భరత్ కొనుగోలు చేసిన నూతన ద్విచక్ర వాహనానికి నిప్పంటించింది. భరత్ బైక్ తో పాటు 17 బైకులు కూడా దగ్ధమయ్యాయి. 19 లక్షల మేరకు ఆస్తినష్టం వాటిల్లిందని పోలీసులు పేర్కొన్నారు. ఆమెను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టు 11 వరకు రిమాండ్ విధించింది.

పి.హెచ్.సిని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.రవి కుమార్

సత్యవల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి పి.హెచ్. సి నీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.రవికుమార్ ఆకస్మికంగా సందర్శించారు. తదుపరి అసుపత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి స్టాఫ్ నర్సు వద్ద రికార్డు లను, ఫార్మా సిస్ట్ రికార్డులను,ల్యాబ్ రికార్డులను అలాగే ఆపరేషన్ థియేటర్ ను తనిఖీ చేశారు .ఫీమేల్ వార్డ్ ,మేల్ వార్డ్ లను అందులో పేషెంట్ లకు అందుతున్న సదుపాయాలను, ఓ.పి ఎంత వస్తుంది మందులు సరిపడ స్టాక్ వుంటుందా అని కర్రీనా పాలెం లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ కు వెళ్లిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.వాసంతి నీ ఫోన్ లో అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు ఇన్నార్టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. దీపిక పాల్గొన్నారు.పక్కనే వున్న అర్బోగ్య విస్తరణ అధికారి టీ .నాగేశ్వరరావు పలు సూచనలు,సలహాలు చేశారు.అలాగే ఐ. ఎల్.ఆర్ లో వ్యాక్సిన్ నిల్వ వుంచుట కొరకు టెంపరేచర్ మెయింటెయిన్ చేస్తున్నారా ? లేదా అని ఫార్మా సిస్ట్ రీటా రత్నం ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ లో ఎన్ని రకాలు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు అన్నిటికి రియేజెంట్స్ వున్నాయా ? లేవా అని ల్యాబ్ టెక్నీషియన్ ఐ.హరినాథ్ నీ అడిగి తెలుసుకున్నారు. అన్ని రికార్డు లు పరిశీలించారు. అలాగే మిగిలిన సిబ్బందిని సమయపాలన పాటించాలని లేనియెడల వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని డి. ఎం & హెచ్.ఓ తెలిపారు.

ఘనంగా కొత్త అమావాస్య అమ్మవారు ఉత్సవాలు

రావికమతం, (విశాఖ సమాచారమ్):- కొత్త అమావాస్య సందర్భంగా శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలు మండలంలో ఘనంగా జరిగాయి రావిక మొత్తం మండల కేంద్రంలోనూ కొత్తకోట మేజర్ పంచాయతీ గ్రామం, మేడివాడ తడికర గ్రామాల్లో అమ్మవారి కి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నివేదించారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి వనువు కుంకుమలు చెల్లించుకున్నారు.

శ్రీ పైళ్ళమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):- తాళ్లపూడి మండలం పైడిమెట్ల గ్రామానికి చెందిన భక్తులు విశ్వావసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా గ్రామ దేవత శ్రీ పైళ్లమ్మ అమ్మవారిని అత్యంత భక్తి, శ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తల్లి అందరికీ ఆయురారోగ్యాలు, సిరి,సంపదలు, అష్టైశ్వర్యాలు కలుగజేసి శుభం కలుగజేయాలని మనస్సూర్తిగా కోరుకున్నారు. ఈ పూజా కార్యక్రమం లో విత్త వెంకట సత్యనారాయణ (నాని), పంగం కృష్ణ కుటుంబీకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని ఒకరికొకరు ఆత్మీయంగా ఉగాది శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఘనంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు

- ప్రజలందరికీ ఉగాధి శుభాకాంక్షలు
- క్రొత్త సంక్షరంలో ప్రజలందరికి మంచిజరగాలి
- హెూం, వివత్తుల నిర్వహణశాఖామాత్యులు వంగలపూడి అనిత

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిలో వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి శ్రీ నూకాంబిక ఆలయంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాధివేడుకలలో హెూం మరియు విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్థానిక జగన్నాధస్వామి ఆలయ పండితులు బంకుపల్లి సత్యనారాయణ పంచాగ్ర ప్రవణం గావించారు. అర్చకులకు సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో హెూం మరియు విపత్తుల నిర్వహణశాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాధి శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నట్లు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దానికి నూకాంబిక అమ్మవారి ఆశీస్సులు కలుగజేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. శ్రీ నూకాంబిక అమ్మవారి పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందదాయకమని, అమ్మవారి సన్నిధిలోనే ఉగాధి పండుగ కుటుంబ సమేతంగా జరుపుకోవడం సంతోషదాయకమని తెలిపారు. కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన జిల్లాయంత్రాగానికి అభినందనలు తెలియజేసారు. అమ్మవారి పండుగ సందర్భంగా నెల రోజుల పాటు జరిగే జాతర లో భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకొనుటకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రజలందరూ అమ్మవారిని దర్శనం చేసుకొని ఆశీస్సులు పొందాలని కోరారు.జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఉగాధి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. తొలిసారి ఉగాధి ఉత్సవకార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషదాయకమన్నారు. సాంప్రదాయబద్ధంగా జరుపుకొనే పండుగ ప్రజలందరికీ సౌభాగ్యాలను కలిగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని, భవిష్యత్ తరాలకు వాటిని వారసత్వంగా అందించాలని జిల్లా కలెక్టరు అన్నారు.పండితులు బంకుపల్లి సత్యనారాయణ పంచాగ్ర ప్రవణం గావిస్తూ పంచాగం శ్రవణం గావించడం, ఉగాధి వచ్చుటి తీసుకోవడం ఎంతోపుణ్యమని తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర నవనాయకుల సందారాన్ని బట్టి సంవత్సరకాల ప్రభావాలను వివరించారు. అనంతరం 12రాశుల ఆదాయ,వ్యయాలను తెలియజేసారు. అనంతరం మాడుగుల మండలం, వీరవల్లి అగ్రహారం, శ్రీ ఉమా భీమలింగేశ్వరస్వామి దేవాలయం అర్చకులు రాంబిల్లి విశ్వాం బరస్వామి, బుచ్చియపేట మండలం దిబ్బపై గ్రామం రామలింగేశ్వర స్వామి దేవాలయం అర్చకులు దొంతుకుర్తి సన్యాశిరావు, మాడుగుల మండలం కోదూరు గ్రామం రామాలయం లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం అర్చకులు పెద్దింటి రాంబాబు, రాంబిల్లి మండలం మామిడివాడ గ్రామం వల్లభనారాయణస్వామి దేవాలయం అర్చకులు పెద్దింటి సీతారామాచార్యులను సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, ఎన్.పి. తుమాన్ సిన్హా, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, అర్బన్ పైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, ఆర్ డి ఓ షేక్ ఆయిషా, ఇంచార్జి జిల్లా పర్యాటక అధికారి ఎస్రికి రమామణి, ఉత్సవ కమిటీ చైర్మన్ పీల నాగ శ్రీను గొల్ల బాబు, ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు, పండగ ప్రత్యేక అధికారిని కే శోభారాణి, జిల్లా దేవాదాయశాఖ అధికారి సుధారాణి, దాడి రత్నాకర్, జిల్లా అధికారులు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్,జిలిమేర ఆనంద్, మాంగెట్టి శంకర్రావు, కాంట్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొదుబల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి , కూటమి నాయకులు, స్థానిక నేతలు, దేవస్థానం అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

మీ ఆరోగ్యాన్ని పటిష్టంగా ఉంచుకుంటూ.....
మరికొంతమందికి అవకాశం కల్పించండి.

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

అలకనంద హెర్బల్స్ వారి విశిష్ట ఉత్పాదన

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశములు యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను తృటింగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం పంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా బయించగలుగుతారు.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

అన్నిగ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఫార్మసీ, బీఫార్మసీ, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిరాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

ప్రజా ప్రయోజనార్థం ఉచిత ప్రకటన

'పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం'
' మద్యపానం వల్ల క్యాన్సర్ వస్తుంది'

ప్రభుత్వాలు చేసే ఇలాంటి ప్రకటనల కంటే పెద్ద జోకు ఇంకేదైనా ఉంటుందా..?

సినిమా హాళ్లలో.. రేడియోల్లో.. టీవీల్లో.. సినిమాల టైటిల్స్‌లో.. న్యూస్ పేపర్లలో.. పాంప్లెట్లలో..

గోడల మీద.. ఇవే ప్రకటనలు..

మొహమాటం లేకుండా ఇది ప్రభుత్వం ప్రజలను చేస్తున్న దగా..అమాయకులతో ఆడుకుంటున్న ఆట..జీవితాలతో చెలగాటం..ప్రజలను..ముఖ్యంగా యువతను పెడతోవ పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్న వైనం.. తాను చేయాల్సింది చెయ్యకుండా ప్రజలకు పనికిరాని హెచ్చరికలు చేసే అతి భయంకరమైన బాధ్యతారాహిత్యం.

ఒకడు కిరాణా కొట్టు పెట్టుకుని నా దగ్గర సరకులు కొనకండి..అవి చాలా ప్రమాదకరమైనవి..వాటితో మీరు ఆహార పదార్థాలు తయారు చేసుకుంటే మీ ప్రాణాలకే ప్రమాదం..

అని చెప్పుకునే వ్యాపారి ఎవరైనా ఉంటాడా?

ఓ మందుల దుకాణం వాడు...బాబోయ్..

మా షాపులో మందులు కొని వేసుకుంటే మీ ప్రాణాలు హాంఫ్..ఇలా చెప్పే సాహసం చేస్తాడా?

ప్రోడెక్ట్ ఏదైనా కావచ్చు.. మాది మంచిది కాదు.. మీకు నష్టం చేస్తుంది.. అని కోట్లు ఖర్చు పెట్టి ఎవరైనా పబ్లిసిటీ ఇచ్చుకుంటాడా.. బుర్రున్న ఏ వ్యాపారీ అలా చేయడు

కాని ప్రభుత్వం నిస్సిగ్గుగా ఈ తరహా ప్రకటనలు సిగరెట్లు.. మద్యం విషయంలో చేస్తూ ఆ ఉత్పత్తుల మీదనే కోట్లాది రూపాయలు ఆర్జిస్తూ పబ్బం గడుపుకుంటోంది. ఇలాంటి ప్రకటనలు ఎన్ని చేసినా ప్రజలు వ్యసనం మానరని నమ్మకం. ప్రజల బలహీనతలను ఇలా సొమ్ము చేసుకునే వ్యాపారాలు కత్తి వ్యాపారాల కంటే.. ఎక్సైర్ అయిపోయిన మందులు అమ్మడం కంటే.. బ్లాక్ మార్కెట్లో సరకులు అమ్మడం కంటే నీచం..హేయమైన వ్యవహారం!

అన్ని అధికారాలు అపకాశాలు చేతిలో ఉంచుకుని మద్యం.. సిగరెట్ల అమ్మకాలు నిషేధించకుండా యథేచ్ఛగా అమ్మకాలు సాగదానికి అనుమతులిస్తూ.. పన్నుల రూపంలో లక్షలాది కోట్ల రూపాయలు ఆర్జిస్తూ.. మరో వైపు ఆయా ఉత్పత్తులు హానికరమైనవని ప్రకటన ద్వారా తెలియజేయడం అంటే.. దానర్థం..అనర్థం ఏమిటి? కొన్ని రకాల లిక్కర్‌ను స్వయంగా ప్రభుత్వమే ఉత్పత్తి చేసి మరీ అమ్ముతోంది కూడా.. మద్యం ప్రకటనలు ఇవ్వరుద కాబట్టి టీవీల్లో నిషేధించిన ప్రభుత్వం అవే పేర్లతో మాంచి నీళ్ళు..లేదా సోడాలు తయారు చేసి ప్రకటనలు జారీ చేస్తుంటే కిమ్మనకుండా ఊరుకుంటోంది.. ఇది ఎవరితో ఆడుకున్న ఆట.. ఏమిటీ దొంగ వేషాలు..

ఇవన్నీ ప్రభుత్వ ప్రాయోజిత రాక్షస క్రీడలు!

మొత్తం దేశంలో ఉత్పత్తులు నిలిపి వేస్తే తప్ప ప్రయోజనం ఉండదు. కేంద్ర ప్రభుత్వం ఆ పని చెయ్యదు..కొన్ని రాష్ట్రాలు అప్పుడప్పుడూ మద్య నిషేధానికి ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. అందుకు కారణం ఇతర రాష్ట్రాల నుంచి దొంగదాటుగా మద్యం రావడం. దేశం మొత్తం మీద ఉత్పత్తులు నిషేధిస్తే తప్ప సంపూర్ణ మద్యనిషేధం సాధ్యపడదు. ఇదే కారణాల వల్ల నిషేధం అమలు విఫలమైన రాష్ట్రాల్లో మన ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది.

ఇదే ప్రతిబంధకం ప్లాస్టిక్ నిషేధం అమలుకు కూడా వర్తిస్తుంది. ప్రభుత్వం ఆయా ఉత్పత్తుల తయారీని నిషేధించకుండా విక్రయించే వ్యాపారులను.. వినియోగించే చిన్న తరహా వర్తకులను వేధించడం మనం నిత్యం చూస్తున్న వికృత కృత్యం..!

ఇవి మాత్రమేనా.. పజల జీవితాలను అతలాకుతలం చేస్తూ ఎన్నో సంసారాలను చిన్నాభిన్నం చేస్తున్న మాదక ద్రవ్యాల ఉత్పత్తి ..రవాణా.. వినియోగంపై కూడా ప్రభుత్వాలకు అదుపు లేకుండా పోయింది. వాస్తవానికి ఇది పెద్ద కష్టమైన పని కాదు. అయితే మన సర్వాధికుల..వాటిని నడిపించే పెద్దలకు చిత్తశుద్ధి లేకపోవడం. దీని వల్ల ఎదురవుతున్న పరిణామాల వికృతరూపాన్ని సాక్షాత్తు మన హైదరాబాదులోనే చాలాసార్లు చూస్తున్నాం. ఎప్పుడో ఒకటో రెండో దాడులు జరపడం .. అదే సమయంలో పేపర్లు.. టీవీలు హడావుడి చెయ్యడం.. మళ్లీ మర్చిపోవడం..

మాదక ద్రవ్యాల కారణంగా యువత పెడదారి పట్టేసి ఎంతగా నాశనం అయిపోతున్నా ప్రభుత్వాలు ఈ విషయంలో అవసరమైనంత తీవ్ర స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు.

నానాటికీ పెచ్చుమీరిపోతున్న బాల్య.. పబ్బాలు.. అశ్లీల నృత్యాల సంస్కృతికి అడ్డుకట్ట వేయడంలో కూడా ప్రభుత్వాలు అలవిమీరిన ఉదాసీనతను ప్రదర్శిస్తున్నాయి..

ఇలాంటి ప్రభుత్వాలను.. విష సంస్కృతులను ప్రదర్శిస్తున్న నాయకులను ఎన్నుకుంటున్న మనల్ని మనమే తిట్టుకోవాలి.

ఇప్పటికైనా మించిపోయింది లేదు.. పభుత్వాలు..వాటిని నడిపే పెద్దల వికృత క్రీడలకు చెక్ పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకు ఇవ్వుడే బీజాలు వెయ్యాలి. నాయకులను నిలదియ్యాలి. ఓటు అడగడానికి వచ్చే నేతలు నీకు వాగ్దానాలు చెయ్యడం కాదు.. వారికి ప్రజల్ పరతులు విధించేస్థాయికి ఎదగాలి.. ఇదంతా మన వల్ల సాధ్యమయ్యేదేనా అని ఎవరికివారు ఊరుకుంటే పరిస్థితిలో ఎప్పటికీ మార్పు రాదు.

పోరాడితే స్వరాజ్యమే
వచ్చింది.. సురాజ్యం ఎందుకు రాదు!?

-ఎలిశెట్టి సురేష్ కుమార్ (జర్నలిస్ట్, 9948546286)

ప్రభుత్వాలు చేస్తున్న పచ్చిమోసం

ప్రేమ

నిన్ను
స్వేచ్ఛగా వదిలేస్తున్నాను
నా నుంచి

స్థిరంగా ఉండని
నా మానసిక స్థితి నుంచీ
నీకు విముక్తి

నిన్ను ప్రేమిస్తున్నాను
అతిగా, ఔను అతి గానే...
నేను ప్రేమిస్తున్నంతగా
ఇంకెవరూ
నిన్ను ప్రేమించకూడదు
నేను చూపించేంత అక్కరకూడా
ఇంకెవరూ చూపకూడదు

నీకు
నేను స్వేచ్ఛనిస్తున్నాను
ఔను పూర్తి స్వేచ్ఛనిస్తున్నాను

నా నూరక్షితమైన ప్రేమ నుంచీ
నా గొప్ప ప్రేమ నుంచీ
నీకు తాత్కిత విముక్తిసుమీ
నీకు పూర్తి స్వేచ్ఛేసుమీ

అయినా
ఓ చిన్న మాట

సన్నెపరూ నీలా ప్రేమించే లేదంటూ
నన్ను వెతుక్కుంటూ
మళ్ళీ వెనక్కు రాబోకు అన్నదే
నా విజ్ఞప్తి

ప్రేమ
ప్రేమను
ప్రేమించినంతగా
మరి దేనినీ
ప్రేమించలేదు
అదే ప్రేమకు
బలమూ బలహీనతా

అయినా
ఈ ప్రేమ
అసామాన్యం
అసాధారణం
ఎంతలా అడుతుందో అని
అనుకుంటాం కానీ
అది తప్పు

మనుషులే ప్రేమతో
ఆడుకుంటున్నారేమో
అందుకే
అన్నీ ఓటమ్ములూ
అన్నీ విషయాలూ

తలవంచేది మనుషులే తప్ప
ప్రేమ కాదు

ప్రేమ ఎప్పుడూ
చిరంజేవీ!!

- యామిజాల జగదీశ్

ఆంధ్ర ముస్లిం యోధుల త్యాగాలు అజరామరం

బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారిలో జాతి,తెగ,మత,కులాలకు అతీతంగా రాజులు, స్వదేశీ సైనికులు, మేధావులు,విద్యార్థులు,సామాన్య ప్రజలతో సహా పలువురు ఉన్నారు.వారిలో మన ఆంధ్ర ముస్లిం యోధులు కూడా ఉన్నారు.వారి స్వాతంత్ర్య పోరాటాన్ని చరిత్ర ముందుకు తెచ్చిన జర్నలిస్ట్ మిత్రుడు సయ్యద్ నశీర్ అహమ్మద్ ధన్యుడు."భారత స్వాతంత్ర్యోద్యమం ఆంధ్రా ముస్లిం యోధులు" పేరున ఎన్నో పరిశోధనలు చేసి పుస్తకాన్ని ప్రచురించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింల త్యాగాల పై ఆయన దాదాపు 25 పుస్తకాలు ప్రచురించారు.

సిపాయిల తిరుగుబాటుకు 77 ఏళ్లకు పూర్వమే1780లో విశాఖపట్నానికి చెందిన స్వదేశీ సైనికుడు సుబేదార్ షేక్ అహమ్మద్ బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసారు.స్వదేశీ వీరుడు హైదరాలీ మీద దాడి కోసం అదనపు సైన్యం తరలింపులో భాగంగా విశాఖ, మచిలీపట్నం, ఏలూరులో గల కంపెనీలను తరలించలుసుకుంది. విశాఖలో సైనిక స్థావరానికి నాయకత్వం వహిస్తున్న సుబేదారు షేక్ అహమ్మద్ సహచరులతో కలిసి తిరుగుబాటు పథకం రూపొందించారు. బ్రిటిష్ అధికారి కాసామేజర్ ను బంధించి స్వదేశీ యోధులు స్వైరవిహారం చేసారు.సైనిక స్థావరాన్ని స్వాధీనం చేసుకున్నారు. జమిందారు గజపతి దేవ్ కుట్రతో కాసామేజర్ విడుదల అయ్యి బ్రిటిష్ వారికి సమాచారం తెలపడంతో యంసి కేస్ నాయకత్వంలో అణచివేతకు సిద్ధమయ్యారు. జమిందారుల సహాయం నిరాకరణ తో ఎట్టకేలకు సుబేదారుని బంధించి విచారణ జరిపి ఉరిశిక్ష విధించారు.సుబేదారు బ్రిటిష్ వారిపై తొలి తూటా పేల్చి స్వాతంత్ర్య భావానికి నాందీ పలికి సంచలనం రేపారు.ఆయన త్యాగాన్ని చరిత్ర మరవదు.బ్రిటిష్ వారి తిరుగుబాటు చేసిన సుబేదారును ఫిరంగి కి కట్టి బ్రిటిష్ వారు పేల్చేశారని మరో కథనం. సుబేదారు ఆంధ్ర ప్రాంతంలోని సత్తెనపల్లి లో జన్మించారు.

కర్నూలు నవాబు రసూల్ ఖాన్: సుబేదారు షేక్ అహమ్మద్ తరువాత కర్నూలు నవాబు గులాం రసూల్ ఖాన్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా 1839లో తిరుగుబాటు చేసారు.పెద్ద ఎత్తున ఆయుధాలు తయారు చేసి బ్రిటిష్ వారికి వెన్నులో చలి పుట్టించిన యోధుడు రసూల్ ఖాన్.ఆయన కర్నూల్ నవాబ్ అలాఫ్ ఖాన్ కనిష్ఠ పుత్రుడు.తండ్రి రసూల్ ఖాన్ సు నవాబుగా ప్రకటించినా అలాఫ్ మరణంతో బ్రిటిష్ వారితో సన్నిహితంగా మెలిగి రసూల్ అన్న మున్సర్ అధికారాన్ని చేజిక్కించుకున్నాడు.ఎనిమిదేళ్ల అనంతరం మున్సర్ అనారోగ్యంతో మృతి చెందగ రసూల్ కే 1823లో నవాబు పదవి దక్కింది.బ్రిటిష్ వారు అయిష్టంగా అంగీకరించారు. రసూల్ కోటను పటిష్టం చేయడమే కాక సైనిక సంపత్తిని పెంచాడు. అంతఃపురంలోనే అయుధకర్మాగారాన్ని స్థాపించి ఆయుధాలను సమకూర్చాడు. ఈయనకు నిజాం సోదరుడు ముబారిజ్ ఉద్ధౌలా అండగా నిలిచాడు. అలాఫ్ రెండో కుమారుడు ముజఫర్ మామ, మేనమామ ఇమాందార్ రసూల్ కార్యకలాపాలను బ్రిటిష్ వారికి చేరవేసాడు. తన్నీ ఇండియా కంపెనీ వీరిపై కమిషన్ వేసి విచారణ చేసింది. విచారణ అధికారి ఆంస్ట్రెంగ్ రసూల్ ఆయుధం సామాగ్రి,కోట పటిష్టతపై బ్రిటిష్ జనరల్ కు లేఖ రాసాడు దాంతో ఆప్రమత్తమైన బ్రిటిష్ వారు బళారి సైనికాధికారి కల్నల్ డైస్ నాయకత్వంలో కర్నూలు కోట ముట్టడించారు.కోటని ఖాళీచేయమని రసూల్ ఖాన్ ను ఆదేశించారు.జనసమ్మర్దం జరగకుండా ఉండాలని రసూల్ కొద్ది సైన్యంతో సమీపంలోని జోహరావురం చేరుకుని బ్రిటిష్ వారితో తలపడ్డారు.సహాయం కోసం నిజాం రాకుమారుడికి, జాగీర్దారులకు వర్తమానం పంపాడు. బ్రిటిష్ వారు వారినుంచి సహాయం అందకుండా జాగర్దలు తీసుకుని రసూల్ ను ఒంటరి చేసారు.1839 అక్టోబర్ 18న జరిగిన యుద్ధంలో రసూల్ ఖాన్ పట్టుబడ్డారు. ఆయనపై విచారణ జరిపి తిరుచనాపల్లి జైలులో నిర్బంధించారు.1840 జులై12న సేవకుడిని లోబర్చుకుని బ్రిటిష్ వారు విషాహారం పెట్టి రసూల్ ఖాన్ ను మట్టు పెట్టారు.నవాబు సాహసవీరగాథను ఇప్పటికీ రాయల సీమలో కందనవోలు నవాబు కథ పేరుతో పాటలు పాడుకుంటారు.

సయ్యద్ అబ్బాస్ అలీఖాన్: వహాబీ ఉద్యమంలో ప్రముఖుడిగా, బ్రిటిష్ వారిపై పరోక్ష యుద్ధం ప్రకటించిన నెల్లూరు ఉదయగిరి దుర్గం నవాబు సయ్యద్‌అబ్బాస్ అలీఖాన్ వహాబీ ఉద్యమం నాయకులతో జత కలిసాడు.ఉదయగిరి ఆంగ్లేయులకు పేష్కష్ కడుకుంది.వహాబీ ఉద్యమనేత ముబారిజ్ ఆంగ్లేయులు తో యుద్ధసమయంలో ఆహారం సమస్య రాకుండా ఉండాలని మద్రాసుకు సమీపంలో ఉన్న ఉదయదుర్గం నవాబ్ ను ఆశ్రయించారు.ఆహారధాన్యాలు, ఆయుధాలను నిల్వ ఉంచడానికి ఈ కోటను ఎంచుకున్నాడు.అందుకు ఉదయగిరి నవాబుకు నిజాం రాజకుమారుడు లక్షరూపాయలు సగడు పంపాడు.అలాగే అన్న సముద్రాలకి చెందిన రహమతుల్లాఖాన్ సు కలుపుకున్నారు. ఇదిలాఉండగా 1838లో నెల్లూరులో ధూంధాస్ సిక్కు గూఢచారి బ్రిటిష్ వారికిపట్టుబడ్డాడు. దాంతో మురాజైదౌలా,రసూల్ ఖాన్, అబ్బాస్ అలీఖాన్,రహమతుల్లాఖాన్ తదితర వివరాలు ఆంగ్లేయులకు తెలిసాయి. ఈ నివేదిక పై విచారణసంఘం వేసి 14నెలలు విచారించారు. చివరికి ముబారిద్ధౌలా,రసూల్ ఖాన్ లను బంధించారు. అబ్బాస్‌అలీ ఖాన్ వహాబీ ఉద్యమ నాయకులతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు వెల్లడయ్యాయి.దీనితోటు రహమ తుల్లాఖాన్ ద్రోహానికి పాల్పడి బ్రిటిష్ వారితో కుమ్మక్కు అయ్యాడు. బ్రిటిష్ వారినుంచి తననుతాను రక్షించుకోవడానికి మిత్ర ద్రోహానికి పాల్పడ్డాడు. దాంతో సయ్యద్ అబ్బాస్ ఆస్తులను జప్తు చేసి ఆయనను తమిళనాడు చెంగల్పట్టుజైలులకు తరలించారు.జైలులో 21 రోజులు నిరాహారంగాగడిపి సయ్యద్ 1841లో తన 80 ఏళ్ల వయస్సులో కన్నుమూసారు.

షేక్ పీర్ షా: 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ యోధుల్లో షేక్ పీర్ షా ప్రముఖుడు. పుట్టుకతో అంధుడని పేర్కొనటన్నా దీనిపై వాదనలు ఉన్నాయి. కేవలం ధార్మిక సంబంధాలతో స్వదేశీ సిపాయిల్లో ఐక్యత తెచ్చి తిరుగుబాటుకు సంసిద్ధం చేయగలిగిన యోధుడు పీర్ షా.ఆయన అంధులు కారని చరిత్ర పరిశోధకులు అంటున్నారు. స్వదేశీ పాలకులపట్ల,స్వదేశం పట్ల గౌరవం, ప్రేమాభిమానం కలిగేలా , ఆంగ్ల సైన్యం లో ఉన్న స్వదేశీ సైనికులు తిరుగుబాటుకు పురిగొల్పడానికి ఆయన రహస్య ప్రచారం కలిగించారు.గ్రామీణుడైనా అందత్వం లెక్కచేయక బ్రిటిష్ వారిని తరిమికొట్టాలనే దృఢ సంకల్పంతో వారిపై సాయిధ పోరాటానికి సిద్ధపడ్డారు. తన స్వగ్రామం యల్లపేట నుంచి 20 కి.మీ దూరంలో ఉన్న కడప సైనిక స్థావరం పై దృష్టి సారించారు. ముస్లింధార్మిక ప్రముఖులతో సంబంధాలు నెరపి,తద్వారా బ్రిటిష్ సైనిక స్థావరంలోని స్వదేశీ సైనికులతో సంబంధాలు పెంచుకున్నారు. పటాలం సుబేదార్ మేజర్ గా బాధ్యతలు చేపట్టిన ముస్లిం అధికారితో ధార్మిక సంబంధం పేరుతో కలిసేనారు. ధార్మికత కోసం అర్థిక, ఆహారం కోసం వారి ఇళ్లకు వెళుతున్నట్లు బ్రిటిష్ వారిని నమ్మించాడు. స్వదేశీ సైనికుల్లో ఐక్యత పెంచేలా మొదట సంకల్పించారు. సిపాయి తిరుగుబాటు ఉత్తరాదిన ప్రారంభం కాగానే 1957 ఆగస్టు 28న పవిత్ర మొహర్రం రోజు ముహూర్తం నిర్ణయించి తిరుగుబాటుకు ప్రేరేపించారు.ఐక్యతతో తిరుగు బాటు చేస్తే అంగ్లేయుల తుపాకులు పనిచేయవని, కత్తులు మొద్దుబారతాయని పీర్ షా ప్రచారం చేసారు.పటాలం సిపాయిలతో రహస్యంగా సంప్రదించారు. వారిలో తిరుగుబాటు జ్వాలను రగిలించారు. ఈ విషయం కంపెనీ గూఢచారులు ఆలస్యంగా గ్రహించారు. ఒక గ్రామీణ ధార్మిక బోధన ద్వారా తిరుగు బాటు జ్వాల రగిలించిన విషయం తెలిసి అంగ్లేయులు నివ్వెరపోయారు. వెంటనే పీర్ షా ను నిర్బంధంలోకి తీసుకుని విచారణ జరిపి 10 సంవత్సరాలు జైలు శిక్ష విధించారు. వెంటనే కడప నుంచి తిరున్నేలి జైలుకు తరలించారు. షేక్ పీర్ షా ను బ్రిటిష్ వారు పంచనతో లొంగదీసుకున్నారు. లేకపోతే మద్రాస్ లోని సిపాయిలు పీర్ షా తనవైపుకు తిప్పుకుని తిరుగుబాటు చేయించేవాడని స్వయంగా కంపెనీ అధికారి ఇలియట్ అన్నారంటే పీర్ షా సాహసం అర్థమవుతుంది.

ఫజలుల్లాఖాన్ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు బ్రిటిష్ అధికారిగా అండగా నిలిచిన సాహసికుడు ఫజలుల్లాఖాన్. పోలవరం డివ్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తూ మన్యం పైదిపట్ట పద్ద అల్లూరి సీతారామరాజుకు మంజూరు చేయించారు. సీతారామరాజు తండ్రి, ఫజలుల్లాఖాన్ స్నేహితులు. సీతారామరాజుకు ఖాన్ అంటే గురు భావం.వ్యవసాయ మూగునులే అల్లూరి మన్యంలో స్థిరవిది ప్రజలను అంగ్లేయులకు వ్యతిరేకంగా మలచడానికి ఖాన్ తోడ్పడ్డారు. సీతారామరాజు మీద కన్నేసి ఉంచమని బ్రిటిష్ ప్రభుత్వం తనకే అప్పజెప్పిందని స్వయంగా రాజు కు తెలిపారు ఖాన్."అవేకాన్ని సమయం వచ్చినప్పుడు ఉపయోగించండి, అప్పటివరకూ మౌనం వహించండి" అని సలహా ఇచ్చాడు.ఖాన్ అంటే ప్రజల్లో మంచి ఆదరణ ఉండేది.తరుచూ ఖాన్, సీతారామరాజు ల మధ్య మన్యం విప్లవం విషయమై రహస్యం చర్చలు జరిగేవి.గాంధీ ఉద్యమాన్ని,ఆయన నడుపుతున్న తీరు ఎప్పటికప్పుడు రాజుకు ఖాన్ బోధిస్తూ ఉండేవారు. బ్రిటిష్ వారికి అనుమానం రాకుండా రాజుకు అండగా నిలిచారు. తనకు స్నేహ్ర కలిగిస్తే నేపాల్ వెళ్లి సన్యాసినవుతానని ఫజలుల్లాఖాన్ కు రాజు అర్థీ పెట్టుకున్నాడు. దాంతో సంచారం చేయడానికి రాజుకు ఖాన్ స్నేహ్ర కల్పించారు. ఖాన్ తాను పదవి విరమణ అయ్యేవరకూ శాంతం వహించమని రాజును కోరారని ఒక కథనం.అప్పటివరకూ ఆయన మీద గౌరవంతో మౌనం వహించిన రాజు ఆ తరువాత పోలీసు స్నేహ్రను ముట్టడించి బ్రిటిష్ వారికి దాడి పుట్టించాడు.అల్లూరి అమరుడైన తరువాత పోన్నలూరి రాధాకృష్ణ మూర్తి "అల్లూరి సీతారామరాజు" గ్రంథంలో ఫజలుల్లాఖాన్ రాజుకు అందించిన అండదండలు వివరంగా రాయడం,ఆయన నిజమైన దేశభక్తుడని,ఆయనను చరిత్ర మర్చిందని రాసాడు.అలాగే గాంధీ ఉద్యమం పై ఆయనకున్న భక్తి,గౌరవం కూడా డా.గోపరాజు తన "ఆకుపచ్చ సూర్యోదయం"లో వివరించారు.అకస్మాత్తుగా ఖాన్ అనారోగ్యానికి గురై1922లో స్వర్గస్థులైనారు.ఆయన మరికొంత కాలం జీవించి ఉంటే రాజుకు మరింత మార్గదర్శనం చేసేవాడిని పోన్నలూరి,డా.గోపరాజు అభిప్రాయపడ్డారు. వీరి రచనలతో ఆయన త్యాగం ప్రపంచానికి తెలిసింది. మరికొందరి ముస్లిం యోధుల త్యాగం,సాహస కార్యాలు మరోసారి చదువుకుందాం.



యం.వి.రామారావు,8074129668

చరిత్రలో ఈ రోజు (ఏప్రిల్ 29)

సంఘటనలు:

1914: ఆంధ్రపత్రిక వారపత్రిక నుంచి దినపత్రికగా మారింది. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు మద్రాసులో ఆంధ్రపత్రికను వారపత్రికగా 1908 సెప్టెంబరు 9 ప్రారంభించారు. దీన్ని బొంబాయిలోని తత్వవివేచక ప్రెస్‌లో ముద్రించేవారు.

1935: భారతీయ రిజర్వు బ్యాంకు స్థాపన.

1936: కళింగ లేదా ఉత్కళ్ అని పిలువబడే ఒడిషా భారతదేశంలో క్రొత్త రాష్ట్రంగా అవతరించింది.

1957: డబ్బు, కాసి, అర్థణా, అణా, బేడ అన్న 'డబ్బు', 'రూపాయి' లను 1 ఏప్రిల్ 1957 నుంచి నయాపైసలు, పైసలు, ఐదు పైసలు, పదిపైసలు అన్న దశాంశ పద్ధతిని ప్రవేశ పెట్టారు. భారతదేశంలో మెట్రిక్ (దశాంశ) పద్ధతిని, తూనికలు కొలతలకు 1 అక్టోబరు 1958 న ప్రవేశ పెట్టారు. 1793: ద్రవ్యరాశి మెట్రిక్ పద్ధతి కొలమానం (యూనిట్) లోని ద్రవ్యరాశి (బరువు) ని కొలిచే, మనం కె.జి అని పిలిచే కిలోగ్రామ్ ని, ఫ్రాన్స్ లో ప్రవేశపెట్టారు.

1960: టిరోస్%-%1 ఉపగ్రహం టెలివిజన్ మొదటి చిత్రాన్ని అంతరాళం నుంచి ప్రసారం చేసింది.

1973: పులుల సంరక్షన పథకం - కార్బెట్టి నేషనల్ పార్కులో పులుల సంరక్షణా పథకాన్ని ప్రారంభించారు.

2001: స్వలింగ వివాహాలను చట్టబద్ధం చేసిన మొదటి దేశం నెదర్లాండ్స్.

2010 : ఆర్జీతం - విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చిన సంవత్సరం.

జననాలు:

1578: విలియం హార్వే, రక్త ప్రసరణ సిద్ధాంతాన్ని వివరించిన ఆంగ్ల వైద్యుడు.

1856: అకాసియో గాలప్రియెల్ వేగాస్, భారత దేశ ప్రముఖవైద్యుడు.

1889: డా.కేశవ్ బలీరాం హెడ్గేవార్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపకుడు.

1911: ఫౌజా సింగ్, భారత అథ్లెట్.

1911: ఏటుకూరి వెంకట నరసయ్య, అధ్యాపకుడు, రచయిత.

1936: తరుణ్ గొగోయ్, భారత రాజకీయ వేత్త, అసోం ముఖ్యమంత్రి.

1938: ఆనంద కృష్ణన్, మలేషియా వ్యాపారవేత్త

1941: అజిత్ వాడేకర్, భారత క్రికెటర్.

1945: సర్వేశ్వర్ సహారియా భారతీయ నెఫ్రాలజిస్టు, అవయవ మార్పిడి నిపుణుడు. పద్మశ్రీ పురస్కార గ్రహీత.

1947: అజిత్ పాల్ సింగ్, భారత హాకీజట్టు మాజీ నాయకుడు, అర్జున అవార్డు, పద్మశ్రీ అవార్డుల గ్రహీత.

1958: విక్కీ హామిల్టన్, అమెరికన్ రికార్డ్ ఎగ్జిక్యూటివ్

1963: వినోద్ కుమార్, ప్రముఖ సినీ నటుడు.

1972: వెంకట్ గోవాడ, రంగస్థల నటుడు, దర్శకుడు, నిర్మాత, టి.వి., చలనచిత్ర నటుడు.

మరణాలు:

1922: హెర్మన్ రోషెక్, స్విట్జర్లాండ్‌కు చెందిన మానసిక శాస్త్రవేత్త.

1943: మైలార మహాదేవప్ప, కర్ణాటకకు చెందిన విప్లవ వీరుడు

1999: మధురాంతకం రాజారాం, రచయిత

2012: ఎన్.కె.పి.సాల్వే, భారత రాజకీయవేత్త.

2018: రాజుం. కె, రంగస్థల నటి.

2022: శరత్ , తెలుగు చలన చిత్ర దర్శకుడు.

మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్

vspnews4@gmail.com

వాట్సాప్ నంబర్ : 9100986585.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):- మండలం లోని రాజయ్య పేట గ్రామ పంచాయతీ పరిధిలో 2025 నుండి 2026 ఆర్థిక సంవత్సరానికి ఎన్ ఆర్ ఈ జి యస్ ఉపాడి హామీ పనులు నక్కపల్లి మండలం ఏపీవో భాగ్యలత ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజియస్ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో సర్పంచ్ పిక్కి అప్పలనర్స, ఆప్తిటిసి గోసల కాసులమ్మ, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, రాజయ్యపేట టిడిపి గ్రామ శాఖ అధ్య క్షులు పిక్కి గంగరాజు, అనకాపల్లి ఐటీడీపీ జిల్లా కమిటీ సభ్యులు మదదా రాంబాబు, పిక్కి జాతీలు, చేపల సోమేష్, పైదేశ్వర, వి ఆర్ పి సత్తిబాబు, మెట్లు, లేబర్, తదితరులు పాల్గొన్నారు.

వరి కుప్ప నూరుస్తుండగా అగ్నిప్రమాదం

కాలి బూడిదైన ధాన్యపు బస్తాలు

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- బుచ్చయ్యపేట మండలం బదిరెడ్డిపాలెంలో గ్రామంలో కుప్ప నూర్చుడి యంత్రంలో మంటలు చెలరేగి వరి కుప్ప గడ్డివాము ధాన్యం బస్తాలు కాలి బూడిద అయిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మోటూరు వారి పాకల వద్ద నలబోయిన ఈశ్వరరావు అనే రైతు వరి నూర్చుడు యంత్రం తో ధాన్యాన్ని నూరుస్తున్న సమయంలో నూర్చుడు యంత్రం లో కొద్దిపాటి చిన్న, చిన్న నిప్పు రవ్వలు ఒకేసారిగా పెద్దగా మంటలు చెలరేగి ట్రాక్టర్ మీద ఉన్న గడ్డి ధాన్యపు కుప్ప కూడా కాలి పోయాయి. మంటలు అంటుకొని పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడడం తో ఎంత ప్రయత్నించినా మంటలు అదుపు చేసే అవకాశం లేక ట్రాక్టర్ గడ్డి ధాన్యపు కుప్ప మొత్తం కాలిపోవడం జరిగింది. ట్రాక్టర్ ఓనర్ ధర్మవల్లి నాగేశ్వరరావు కు సంభవిత వల్ల ట్రాక్టర్ ఓనర్ కి 50 వేలు అస్తి నష్టం కలిగింది. రైతు అయినటువంటి నల్లబోయిన ఈశ్వరరావుకి సుమారుగా 40 ధాన్యపు బస్తాలు గడ్డి 50 వేలు నష్టం వాటిల్లినట్టు అంచనా వేస్తున్నారు. నష్ట పోయిన రైతుని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

మైనర్ బాలికపై ఉపాధ్యాయుడు అసభ్య ప్రవర్తన

మధురవాడ, (విశాఖ సమాచారమ్):- మధురవాడ వాంబే కాలనీ సమీపంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఆరేళ్ల బాలికపై వ్యాయామ ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిని నిలదీశారు. అనంతరం చితకబాది 1125 కాల్ చేశారు. పోలీసులు పాఠశాలకు వచ్చి నిందితుడిని స్టేషన్‌కి తరలించారు.

Spoken English -14

A SCHOOL @

What school did you go to? - నీవు ఏం స్కూలు కి వెళ్ళావు?

?= I went to Millennium high school, founded in 1999.- నేను మిలీనియమ్ హైస్కూలు కి వెళ్ళాను.ఇది 1999లో స్థాపించబడింది.

Where is the school located?- స్కూలు ఎక్కడ వుంది?

It's located in New York City, United States.- ఇది యునైటెడ్ స్టేట్స్ లో న్యూయార్క్ నగరంలో వుంది.

Do you like the architecture of the school?- నీకు స్కూలు నిర్మాణ శైలి నచ్చుతుందా?

Yes, I do. The architecture is not really impressive, but I like it that the building's architects left plenty of space for lounging.- అవును నచ్చుతుంది. నిర్మాణ శైలి వచ్చినప్పటికీ, అక్కడ భవనాలు నచ్చుతాయి.లాంజింగ్ కు చాలా స్థలం వదిలిపెట్టారు.

What are the teachers like? - నీకు ఏ టీచర్లు నచ్చుతారు?

Most of the teachers there are helpful and friendly. I especially like Mr. Mike, my Physics teacher.+ అక్కడ టీచర్లలో చాలా మంది సహాయకారిగా, స్నేహితులుగా వుంటారు.ముఖ్యంగా ఫిజిక్స్ టీచర్ మైక్ ను ఇష్టపడతాను.

How long have you spent there? - నీవు అక్కడ ఎంతసేపు గడుపుతావు?

I have spent 3 years of upper secondary school there. - నేను అక్కడ అప్పర్ సెకండరీ స్కూలు లో 3 సం. గడిపాను.

Is that a single-sex school?- అది ఏక లింగస్తులు గల స్కూలా?

No, it isn't. This is a unisex school.- లేదు, అది కో ఎడ్యుకేషన్ స్కూల్.

Do you like the school uniform?+ నీకు స్కూలు యూనిఫాం నచ్చుతుందా?

We don't wear uniforms at school, actually.- నిజానికి మేము స్కూలు లో యూనిఫాం ధరించము.

Why do you enjoy the time there- అక్కడ సమయాన్ని గడపడానికి ఎందుకు ఇష్టపడుతున్నావు?

What important lesson did you learn from school?- స్కూలు నుండి నీవు నేర్చుకున్న ముఖ్యమైన పాఠం ఏది?

?= I learned how to work in a group in which there are many friends coming from different cultures.- That's the lesson of cooperation.- వివిధ సంస్కృతులనుండి వచ్చిన అనేక మంది స్నేహితుల బృందంతో ఎలా పనిచేయాలో నేర్చుకున్నాను.అదే సహకారము అనే పాఠం.

™Will you recommend that school to others?= ఇతరులకు ఆ పాఠశాల గురించి చెబుతావా?

™Yes, of course. I'm proud to recommend Millennium High School to anyone who is searching for a good place to learn.= అవును నేర్చుకోవడానికి మంచి ప్లేస్ గురించి వాకబు చేసే వారికి మిలినియమ్ హైస్కూలు గురించి గర్వంగా చెప్తాను.

By Dr.P.V.Ram, Visakhapatnam. 9553574250

నిజాయితీ విలువలతో కూడిన రాజకీయం జనసేన పార్టీది

పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్

విశాఖపట్నం, విశాఖ సమాచారమ్ బ్యూరో):- నిజాయితీ విలువలతో కూడిన రాజకీయం జనసేన పార్టీ అని పౌరసర ఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం విశాఖ విచ్చేసిన ఆయన పట్టణంలోని సీతమ్మపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఆయనకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాల యంలో పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలసలు, యువతకు ఉపాధి కల్పనపై చర్చిస్తున్నామని త్వరలో విశాఖకు, ఉత్తరాంధ్రకు ఎమ్మెస్ ఎస్ పరిశ్రమలు మరియు ప్రభుత్వం ద్వారా భారీ స్థాయిలో పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని దీంతో యువతకు నిరుద్యోగ సమస్య, పల సలు ఉత్తరాంధ్రలోని ఉమ్మడి జిల్లాలోని సమస్యలు తీరుతాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి,ఉప ముఖ్య మంత్రి పి.ఫౌర్ పథకం అమలు చేశారని, దీపం పథకం ద్వారా 99 లక్షల మంది గ్యాస్ వినియోగదారులకు ఉచిత గ్యాస్ పంపిణీ చేశామని తెలిపారు. 2025-26ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ ఒకటి నుంచి మరల ఈ ఉచిత గ్యాస్ పంపిణీ జరు గుతుందని తెలిపారు. దాన్యం కొనుగోలు విషయంలో ఉత్తరాంధ్రలో 24 గంటలలోపు రైతులు ఖాతాలో డబ్బులు చెల్లించామని, రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేసి రూ. 8200 కోట్లు అన్నదాతలైన రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామని తెలిపారు. గత ప్రభుత్వం రోడ్లపై వివక్షత చూపించారని, పాడైన రోడ్లు పై పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పర్యటించి రోడ్ల విషయంలో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. 21 నియోజక వర్గాల్లో గెలిచిన జనసేన పార్టీ అభివృద్ధి, సంక్షేమంలో సమానంగా ముందుకు తీసు కొని వెళ్లడమే ధ్యేయమని తెలిపారు. పిఠా పురం ఆవిర్భావ దినోత్సవ సభలో విశాఖ పట్నం నుంచి కార్యకర్తలు నాయకులు, జనసేన వీర మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. భవిష్యత్తులో జనసేన పార్టీని బూత్ స్థాయి నుంచి గ్రామ, మం డల, పట్టణ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేస్తామని, ప్రజల్లోకి పార్టీని మరింత దగ్గరికి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అంతేకాకుండా విశాఖలో అనేక సమస్యలపై భూకబ్జాలు, ఋషికొండపై పర్యావరణ సమస్యపై పోరాటాలు పవన్ కళ్యాణ్ చేశారని తెలిపారు. ఈ కార్య క్రమంలో విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, జనసేన కౌన్సిలర్లు, జిల్లా పార్టీ ప్రెసిడెంట్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలి

- చింతపల్లి లో శాంతి ర్యాలీ కార్యక్రమం
- పాస్టర్స్ పెలోషిప్ నాయకులు, షారోన్ టీం సభ్యులు.

చింతపల్లి, (విశాఖ సమాచారమ్):- దేవుని సేవకులు రెవ. డాక్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి పై సమగ్ర దర్యాప్తు జరపాలని పాస్టర్స్ పెలోషిప్ నాయకులు షారోన్ బృందం సభ్యులు అన్నారు.

అల్లూరి జిల్లా చింతపల్లి, జీకే వీధి, జి మాడుగుల మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు, షారోన్ బృందం సభ్యులు ఆయా ప్రాంతాల్లో సేవ చేస్తున్న దైవజనుల ఆధ్వర్యం లో మండల కేంద్రమైన చింతపల్లి లో శాంతియుత ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ రాల్లీ కార్యక్రమం స్థానిక మార్కెట్ నుంచి హనుమాన్ జంక్షన్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో పాస్టర్ ప్రవీణ్ మృతి పై సమగ్ర దర్యాప్తు జరపాలని,పాస్టర్ లకు భద్రత కల్పించాలని,అలాగే క్రైస్తవ మందిరాల భద్రత కల్పించాలని నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు మాట్లాడారు.

ఈ 24 నా మరణించిన దైవజనులు రెవ.డాక్టర్ ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటని అన్నారు .

ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.

క్రైస్తవ సమాజమంతా సంఘటితం కావాలని, క్రైస్తవ సమాజం నుంచి ఒక సందేశం ప్రభుత్వానికి వినిపించడంలో భాగం గా ఈ శాంతియుత ర్యాలీ కార్యక్రమం నిర్వహించినట్లు పాస్టర్స్ పెలోషిప్ ,షారోన్ టీం సభ్యులు తెలిపారు. ఈ. ర్యాలీ కార్యక్రమం లో చింతపల్లి గూడెం కొత్తవీధి, జి మాడుగుల మండలాల నుంచి అధిక సంఖ్యలో దైవ జనులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

వడ్డాది నుండి గంధవరం వరకు ఆర్ & బి రహదారి పునర్నిర్మాణం పనులు కాబ్దిరోజుల్లోనే ప్రారంభం

చోడవరం, (విశాఖ సమాచారమ్):- దీర్ఘకాలిక సమస్య అయిన వడ్డాది నుండి గంధవరం వరకు ఉన్న ఆర్ & బి రహదారి పునర్నిర్మాణం అలస్యం అవడం వలన క్షేత్ర స్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్ దృష్టికి చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పివివిస్ఎన్ రాజు తీసుకువెళ్లారు. అనకాపల్లి కార్యాలయంలో పార్లమెంటు సభ్యులను కలసి ఈ రహదారి దుస్థితి వలన ప్రజలు పడుతున్న ఇక్కట్లు, తరచు జరుగుతున్న ప్రమాదాలవలన అనేకమంది తీవ్ర గాయాలు పలగడం, ప్రాణాలు కోల్పో వడాన్ని వారి దృష్టికి తీసుకు వెళ్లారు. వెనువెంటనే సిఎం రమేష్ ఆర్ & బి శాఖ ఉన్నత అధికారులతోను మరియు కాంట్రాక్ట్ తీసుకొన్న కంపెనీ యజమాన్యంతోను సుధీర్ఘంగా చర్చించి వెంటనే రహదారి నిర్మాణం పనులు మొదలు పెట్టాలని ఆదేశించుట జరిగింది. దీనిపై స్పందించిన కాంట్రాక్టు యాజమాన్యం రెండు వారాల్లో పనులు ప్రారంభిస్తామని తెలియచేసారు.

ఈ ప్రధాన సమస్యపై ఎంతో శ్రద్ధ తీసుకుంటున్న సిఎం రమేష్ చోడవరం నియోజకవర్గ ప్రజల తరఫున జనసేన పార్టీ కృతజ్ఞతలు తెలియచేస్తుంది.ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డి. పరమేశ్వరరావు పాల్గొన్నారు.

పాస్టర్ మృతిపై నిష్పక్షపాత విచారణకు డిమాండ్

మచిలీపట్నం (గొడుగుపేట), పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై నిష్పక్షపాత విచారణ చేయాలని, ముస్లిం మైనారిటీల రక్షణ ప్రత్యేక చట్టం తేవాలంటూ క్రైస్తవ మత పెద్దలు, సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని తెలుగు చర్చి నుంచి కోనేరు సెంటరు వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోనేరు సెంటరులో కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. పెద్దలు, నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్రైస్తవులపై దాడులు ఎక్కువ అయ్యయన్నారు. సువార్తపై జరుగుతున్న మతోన్మాద దాడులు అరికట్టాలంటూ డిమాండ్ చేశారు. ప్రవీణ్ మృతిపై సీబీఐ విచారణ చేయాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం, పోలీసులను అనుమానించడం లేదని, కేవలం పారదర్శక దర్యాప్తు మాత్రమే కోరుతున్నామన్నారు. వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కిట్టు, నాయకులు జక్కుల ఆనంద్, థామస్‌నోబుల్, కాంగ్రెస్ నాయకులు కొడమంచిలి చంద్రశేఖర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ విక్టర్‌ప్రసాద్, సీపీఎం నాయకులు బూర సుబ్రహ్మణ్యం తదితరులు సంఘీభావం ప్రకటించి ర్యాలీలో పాల్గొన్నారు. రెవరెండ్ లాంబర్ట్ జాస్పర్‌తోపాటు పలువురు మతపెద్దలు, క్రైస్తవ సంఘాల నాయకులు ప్రసంగించారు. మచిలీపట్నం, పెడన, గూడూరు ప్రాంతాలకు చెందిన క్రైస్తవ సంఘాలు, దైవసేవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వడ్డాదిలో ఘనంగా రంజాన్ వేడుకలు

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- మండలంలోని వడ్డాది లో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నెల రోజులు ఉపవాస దీక్షలు అనంతరం రంజాన్ పండుగను జరుపుకున్నారు. స్థానిక శారదా నది సమీపంలో ఉన్న మసీదుకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు తరలివచ్చి నమాజ్ చేశారు. ఒకరి నొకరు ఆలింగనం చేసుకుని అల్లాకు ప్రార్థనలు చేశారు. విశాఖ నరవ నుండి వచ్చిన మత గురువు షేక్ నజర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ నమాజ్ చేశారు. రంజాన్ సందర్భంగా నెల రోజుల ఉపవాస దీక్షలను విరమించి ఆహారం స్వీకరించారు. ఈ సందర్భంగా మసీదును ప్రత్యేకంగా అలంకరించారు. ముస్లిం సోదరులకు పలువురు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

విద్య, ఉద్యోగ సమాచారం

ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్‌లో మేనేజిరియల్ పోస్టులు

న్యూ దిల్లీలోని ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్, నవరత్న కంపెనీ.. ఒప్పంద ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు వివరాలు: ఖాళీలు

1. సీనియర్ మేనేజర్ (ప్రాజెక్ట్)- 05
2. మేనేజర్ (ప్రాజెక్ట్)- 05
3. మేనేజర్ (కాపర్ స్మెల్టర్)- 01
4. మేనేజర్ (అల్యూమినియం స్మెల్టర్)- 01
5. మేనేజర్ (టీంరబ్)- 01
6. డిప్యూటీ మేనేజర్- (ప్రాజెక్ట్)- 04

మొత్తం ఖాళీల సంఖ్య: 17

విభాగాలు: కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్/ సివిల్/ మెటలర్జీ ఇంజినీరింగ్/ మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్ ఇంజినీరింగ్/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్/ సివిల్.

అర్హత: కనీసం 65 శాతం మార్కులతో కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్/ సివిల్ ఇంజినీరింగ్ విభాగాల్లో బీఈ/ బీటెక్/ బీఎస్సీ ఉత్తీర్ణతతో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.

జీతం: సీనియర్ మేనేజర్‌కు రూ.90,000- రూ.2,40,000బీ మేనేజర్‌కు రూ.80,000-రూ.2,20,000బీ డిప్యూటీ మేనేజర్‌కు రూ.70,000-రూ.2,00,000.

వయోపరిమితి: 28.02.2025 నాటికి డిప్యూటీ మేనేజర్‌కు 32 ఏళ్లుబీ మేనేజర్‌కు 36 ఏళ్లుబీ సీనియర్ మేనేజర్‌కు 40ఏళ్లు మించకూడదు.

ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తు చివరి తేదీ: 14.04.2025.

దీన్ దయాల్ పోర్ట్ అథారిటీలో మెడికల్ ఆఫీసర్ పోస్టులు

ఖచ్‌లోని దీన్ దయాల్ పోర్ట్ అథారిటీగుజరాత్ ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకీ దరఖాస్తులు కోరుతోంది. ఏప్రిల్ 10వ తేదీ వరకు అభ్యర్థులు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

పోస్టు పేరు- ఖాళీలు

మెడికల్ ఆఫీసర్: 02

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో ఎంబీబీఎస్‌లో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 50 ఏళ్లు.

జీతం: నెలకు రూ.80,000.

దరఖాస్తు ప్రక్రియ: ఆఫ్‌లైన్ ద్వారా.

చిరునామా: ది చీఫ్ మెడికల్ ఆఫీసర్ దీన్‌దయాల్ పోర్ట్ అథారిటీ, దీపీఏ హాస్పిటల్, పోర్ట్ కాలనీ, గోపాలపురి-ఖచ్, గుజరాత్-370240

ఎంపిక విధానం: విద్యార్హత, పని అనుభవం ఆధారంగా.

దరఖాస్తు చివరి తేదీ: 10-04-2025.

ఏపీపీజీసెట్-2025 నోటిఫికేషన్

విద్యా ఉద్యోగ సమాచారం

ఏప్రిల్ 2 నుంచి దరఖాస్తులు ప్రారంభం

జూన్ 9 నుంచి 13 వరకు ప్రవేశ పరీక్ష

ఆంధ్రప్రదేశ్ పోస్టు గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025-26 విద్యాసంవత్సరానికి ఏపీ ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీన్ని తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నిర్వహిస్తోంది. ఈ పరీక్ష ద్వారా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ పీజీ కళాశాలల్లో పోస్టు (గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు పరీక్ష నిర్వహించనుంది. దీని ద్వారా ఎంఏ /ఎంకాం/ ఎంఎస్సీ తదితర పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఏప్రిల్ 2 నుంచి దరఖాస్తులు ప్రారంభంకానున్నాయి. ప్రవేశ పరీక్షలు జూన్ 9 నుంచి 13 వరకు నిర్వహించనున్నారు. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

ముస్లిం సోదరుల రంజాన్ శుభాకాంక్షలు

తాళ్లపూడి , (విశాఖ సమాచారమ్):- తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామ మసీదులో ముస్లిం సోదర, సోదరీమణులు ఉపవాసాలు ముగిసాయి. రంజాన్ సందర్భంగా ప్రార్థన నిర్వహించి, సేమియాను పంచి నోటిని తీపి చేస్తూ ఈద్ ముబారక్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇనూర్ వేగేశ్వరపురం ప్రెసిడెంట్ కుదన్, ట్రెజరీ అమునల్లహ్, సెక్రటరీ ఎండి గఫూర్, ఎస్.కె జి షరీఫ్, ఇస్మాయిల్, సయ్యద్ జఖీద్, అరిఫ్, అరాఫత్ పాల్గొన్నారు.

ఆచార్య దార్లకు ఏ.పి. ప్రభుత్వ ఉగాది పురస్కారం

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):- సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఉగాది పురస్కారంతో సత్కరించింది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కోనసీమ జిల్లాకు చెందిన ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. కవిగా ఆయన 'దళిత తాత్త్వికుడు', 'నెమలి కన్నులు' కవితా సంపుటాలను, 'వీచిక' సాహిత్య విమర్శ వ్యాసాలు, 'బహుజన సాహిత్య దృక్పథం', 'పునర్మూల్యాంకనం' 'సాహితీసులోచనం' ఆత్మకథ 'నెమలికన్నులు' తదితర గ్రంథాలు రచించారు. గతంలో సెంట్రల్ యూనివర్సిటీ వారు పరిశోధన బోధన రంగాలలో విశేషమైన కృషి చేసినందుకు గాను ఇచ్చే ఛాన్సలర్ అవార్డుతో పాటు లక్షరూపాయల ప్రత్యేక పరిశోధన నిధిని అందుకున్నారు. వీటితోపాటు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు ఇచ్చే కీర్తి పురస్కారం, జాషువా జాతీయ పురస్కారం తదితరు పరిష్కారాలు అందుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అనేక విశ్వవిద్యాలయాలలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబెర్ గా ఉన్నారు. ఈ అవార్డ్ పుష్కరం రావడం పట్ల హెడ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యాపకులు, విద్యార్థులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

తాకాశి వీధి సూకాలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- తాకాశి వీధి లో పుట్టలో స్వయంభూగా వెలసిన శ్రీ నూకంఖిక అమ్మవారు ఉగాది పండుగ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అమ్మవారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాకాసి రాజేష్,ఆలయ చేనస్థాపక, ధర్మకర్త , తాకాశి కన్నబాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాసి కిషోర్,తాకాశి వీధి పంచాయితీ పెద్దలు, ఉత్సవ కమిటీ, సభ్యుల, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, పాల్గొన్నారు. తాకాశి కొండల రావు, తాకాశి సూర్యారావు, బేతి ఈశ్వర రావు, బోయిన వరహాలు తాడి రామకృష్ణ, గంగుపోవు మహేష్ దోర, తాకాశి సత్యం దోర, తాకాశి నాగేష్, తాకాశి విశ్ వేశ్వరావ్, అదుట రమణ బాబు, పలక చంటి, దొండ రామారావు, తాకాశి కిషోర్, తాకాశి నరేష్, తాకాశి అనిల్, కారుకొండి కన్నా, పల్లెల సురేష్, బలి రెడ్డి సత్య, చింతల నవీన్, బుర్ర అశోక్, బుగత అశోక్,తాకాశి వీధి ప్రజలు, పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఉగాది ఉత్సవాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- స్థానిక బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో సత్యాస్ లక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో వైభవంగా ఉగాది ఉత్సవాలు జరిగాయి. బుర్ర గిరిజ సిరి స్పందన విద్యార్థులు చేసిన భరతనాట్యం, లంబాడి డాన్స్, జానపదం నృత్యాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కమిటీ సభ్యులు గిరిజాస్పందలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. తెలుగు సంవత్సరాది ఉగాది ఉత్సవాలు బెస్ట్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు సంస్కృతి మనకే కాకుండా మన పిల్లలు కూడా అలవాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవాధ్యక్షుడు పి నర్సింగరావు, చైర్మన్ పిఎస్అప్పారావ్ ,అధ్యక్షులు బివిస్ఎంకె జోగి నాయుడు, కార్యదర్శి పెంటకోట ప్రభాకర్, కోశాధికారి భర్రిశాన శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ. బుర్రశివ క్లబ్ దైరెక్టర్లు బుర్ర శ్రీనివాసరావు, బుల్లపల్ల నాయుడు, బుర్ర లక్ష్మణరావు,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పుష్కలంగా పంటలు, జిల్లా సస్యశ్యామలం - సుభిక్షం

- జిల్లాకు అన్ని శుభాలే పంచాంగ శ్రవణంలో పేర్కొన్న పంచాంగ కర్త వేదుల సాయి ప్రశాంత శర్మ
- ఘనంగా ఉగాది విత్తు వసు నామ సంవత్సర వేడుకలు
- జిల్లా సుభిక్షంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్ష
- ఉగాది వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- స్థానిక మోదకొండమ్మ ఆలయం కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉగాది వేడుకలు శాస్త్రోక్తంగా మంత్రోచ్చారణలతో అత్యంత వైభవంగా నిర్వహించారు.

పంచాంగ కర్త వేదుల సాయి ప్రశాంత శర్మ పంచాంగ శ్రవణాన్ని చదివి విని పించారు. పంచాంగ కర్త పంచాంగ శ్రవణం చేయగా అతిథులు అశాంతం విన్నారు.శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం రాశి ఫలాలను ఆదాయ వ్యయాలను తెలియజేశారు. ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి జిల్లా సస్యశ్యామలంగా ఉంటుందని అన్నారు. ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ ఏడాది జిల్లా లో పంటలు బాగా పండి సస్య శ్యామలంగా ఉండాలని ఆకాంక్షించారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.ఉగాది వేడుకల్లో నిర్వహించిన కవి సమ్మేళనం ఆసక్తిగా జరిగిందన్నారు. తెలుగు భాషాభివృద్ధికి మరింత కృషి చేస్తామని చెప్పారు. అనగనగనగా రాగమతి శయయిల్లుచునుండు

తినగ తినగ వేము తీయగనుండు
సాధనమున పనులు సమకూరు దరలేను
విశ్వదాభిరామ వినరవేమ అనే వేమన పద్యాన్ని వినిపించారు.పాదుతూ పాదుతూ ఉంటే రాగం మెరుగ్గా వస్తుందని,తింటూ తింటూ ఉంటే వేప కూడా తీయగా ఉంటుందని సాధన వలన పనులు సాధ్యమవుతాయని పద్యం అర్థాన్ని జిల్లా కలెక్టర్ వివరించారు.

అర్చకులకు సత్కారం

అరకు వ్యాలీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అర్చకులు బాల గణేష్ కు రూ.10,116 లు,

సుకూరు రామలింగేశ్వర ఆలయం అర్చకులు రామకృష్ణ పరమహంసకు రూ.10,116లు,

వంతల గ్రామం రామాలయం అర్చకులు వంతల అప్పలనాయుడు కు రు.10,116లు,

రాయిగడ్డ గ్రామం రామాలయం అర్చకులు కించే సత్యనారాయణకు రూ.10,116లు చెక్కులను అందజేసి సాలువాలు కప్పి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సొర్రమన్ పటేల్, జిల్లా రెవిన్యూ అధికారి కే. పద్మలత,మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, డిఆర్ఓ పిడి వి. మురళి, జిల్లా ఉద్యానవనాధికారి ఏ. రమేష్ కుమార్ రావు, డ్వామా పిడి డా. విద్యాసాగర్, ఏపీఎంఐపి పిడి రహీం, పాడేరు తాసిల్దార్ వంజంగి తిరనాథరావు నాయుడు, పాడేరు సర్పంచ్ కె .ఉపేంద్రి , మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు వంజంగి కాంతమ్మ, మాజీ ఎంపీపీ విజయ రాణిదేవాదాయ ధార్మాదాయ శాఖ అధికారులు సిబ్బంది, వివిధ ఆలయాల అర్చకులు, పలువురు తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాలకు విరాళాలు సేకరణ

ఉత్సవ కమిటీ సభ్యులు దురియా హేమంత్, పసుపులేటి : వినాయక రావు

చింతపల్లి, (విశాఖ సమాచారమ్):- ఏజెన్సీ వాసుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సన్నాహాలు చేస్తోంది. ఈ జాతర నిర్వహణ కు సంబంధించి ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దురియా హేమంత్ పసుపులేటి వినాయక రావు నేతృత్వంలో, గ్రామ పెద్దలు జడ్ పి టీ సీ .పోతురాజు బాలయ్య, వర్తక సంఘం నాయకులు వి జోగేశ్వరరావు, పెదిరెడ్ల బేతాకుడు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు అధ్యర్యంలో ఈ విరాళాలు సేకరించే కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దురియా హేమంత్ పసుపులేటి వినాయక రావు మాట్లాడారు.

గ్రామ దేవత, మన్య వాసుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారు జాతర మహోత్సవాలను ఏప్రిల్ 24 నుంచి 27 వరకు 4 రోజులు పాటు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో జాతర ను ఘనంగా నిర్వహించేందుకు అందరి సహకారంతో, విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.. ఈ కార్యక్రమం ను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, పి ఆర్ టి యు, అధ్యక్షులు యు.వి గిరి, గ్రామ పెద్దలు తో పాటు తాటిపాకల నాగేశ్వరరావు,రమేష్, నగేష్, పీసా కమిటీ నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పించన్లు గౌరవంగా పంపిణీ చేయాలి

- ఐదు సచివాలయాల ఫలితిలో పైలట్ గా ఎఐ సాంకేతికత వినియోగం
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు, (విశాఖ సమాచారమ్):- ప్రతి పించన్ లబ్ధిదారుని ఇంటికి వెళ్లి స్వయంగా పించన్ పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు, ప్రత్యేక అధికారులు, డిఆర్డిఎ అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 30, 31 తేదీలు ప్రభుత్వ సెలవు పురస్కరించుకొని 29వ తేదీ శనివారం నాడే పించన్ సొమ్ము మొత్తం డ్రా చేయాల్సిందిగా ప్రభుత్వ ఆదేశాల మేరకు డ్రా చేసిన మండలాల పై ఆరా తీసిన కలెక్టర్ డ్రా చేసిన మొత్తాలను జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ఏప్రిల్ ఒకటవ తేదీన లబ్ధిదారుని ఇంట వద్దనే పించన్ పంపిణీ చేయాలని ఆదేశించారు. 300 మీటర్లు దాటితే డివైస్ అడుగు తుందని, దానిని దృష్టిలో పెట్టుకుని ఆసుపత్రి లేదా ఇతర కార్యక్రమాల నిమిత్తం బయటకు వెళ్ళిన పించనుదారులకు మినహా మిగిలినవారికి తప్పనిసరిగా వారి ఇంటి వద్దనే పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా పంపిణీ సమయంలో లబ్ధిదారు నుండి ఎటువంటి ధన, వస్తు రూపేణా కానుకలు స్వీకరించరాదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి సచివాలయంకు 8 నుండి 10 డివైస్ లు నూతనంగా పంపిణీ చేసినందున ఎక్కడా ఎటువంటి సమస్య లేకుండా పంపిణీ చేయాలన్నారు. పంపిణీ ఐన వెంటనే ఆయ డివైస్‌లకు సంక్షిప్త సమాచారం అందుతుం దన్నారు. అదేవిధంగా ఎఐ (ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్) ద్వారా పించన్ పంపిణీ ఐన వెంటనే లబ్ధి దారుని పేరు ఉచ్చరిస్తూ వారికి ఎంత పించన్ అందినది పేరు, నగదు మొత్తం తదితర వివరాలతో వాయిస్ మెసేజ్ వస్తుందని, ఈ ఎఐ సాంకేతికతను జిల్లాలో ఐదు పంచాయితీలో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేస్తున్నామని దళలవారిగా అన్ని సచివాలయాలకు ప్రవేశ పెడతామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. చింతూరు మండలం ఎజి కోదూరు, ఏటపాక మండలం విసాపురం, విఆర్ పురం మండలం ములకనాపల్లి, కూనవరం మండలం జగ్గవరం, రంపచోడవరం మండలం రంపచోడవరం -2 సచివాలయాల ఫలితిలో పైలట్ గా ఎఐ సాంకేతికతను వినియోగిస్తున్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ పిడి వి. మురళి, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు : సిపిఎం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి- అమ్యుతాపురం నిర్వాసితులకు న్యాయం చేయాలని అమ్యుతాపురం మండలం తిమ్మరాజుపేటలో శాంతియుతంగా మానవహారం చేస్తున్న నిర్వాసిత నాయకులు కర్రి అప్పారావు, కె.సోమునాయాయుడులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని, సిపిఎం అమ్యుతాపురం మండల కార్యదర్శి ఆర్.రామునను గృహ నిర్బంధించడాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందనీ పార్టీ జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు..రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అచ్యుతాపురం రోడ్డు శంకుస్థాపనకు వస్తున్న కారణంగా రెండు రోజులు ముందు నుండే సిపిఎం నాయకులకు, నిర్వాసితుల నాయకుల ఇళ్లకు వెళ్ళి గృహనిర్బంధం చేయడం, ఫోన్లు చేసి బెదిరించడం, ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక చర్య. ప్రజల తరుపున పోరాడుతున్న సిపిఎం నాయకులపై కక్షపూరితంగా వ్యవహరించి నిర్బంధం చేసి ఉద్యమాలను అణిచివేయడం మూర?త్వం. ఉద్యమాలపై నిర్బంధాలు మోపితే ప్రజలు తగిన గుణపాఠం కూటమి ప్రభుత్వానికి చెప్పక తప్పదు అన్నారు . నిర్వాసితులకు సమ్మతిపోరాం చెల్లించకుండా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రోడ్డుకు శంకుస్థాపన చేయడం పేద ప్రజలకు తీవ్ర ద్రోహం చేయడమే. రోడ్డు నిర్మాణం చేపట్టి పేద ప్రజల భూములు, ఇళ్లకు తీసుకొని ఎస్ఇజెడ్ కంపెనీల లాభాల కోసం కూటమి ప్రభుత్వం పనిచేయడం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలోతొక్కడమే. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ ప్రభుత్వం అర్ధగోలుగా చేస్తున్న భూసేకరణలను నిలుపుదల చేసి పేదల పక్షాన నిలబడతామని చెప్పి అధికారంలోకి వచ్చి మాట తప్పుతున్నారు.

ఇప్పటికైనా అనకాపల్లి - అమ్యుతాపురం రోడ్డు నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, ప్యాకేజీ చెల్లించి, టిడిఆర్ బాండ్లు స్థానంలో నగదు రూపంలో పరిహారం ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ ప్రకారం భూములు, ఇళ్లు, షాపులు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించాలి. రోడ్డుకి ఇరువైపుల చిరువ్యాపారులు చేసుకుంటున్న వారు ఈ రోడ్డు విస్తరణ కారణంగా ఉపాధి కోల్పోతున్నారు. వారికి ఉపాధి, పునరావాసం కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది.

ఉపమాక లో శివయ్య కళ్యాణానికి 3న రాటోత్సవం"

ఆలయ అర్చకులు మహేష్

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):- ఉపమాక ప్రాచీన శివాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవానికి సంబంధించి ఏప్రిల్ మూడవ తేదీన రాటోత్సవం జరుగుతుందని అర్చకులు వెలువలపల్లి మహేష్,సంతోష్ అన్నారు. ప్రతీవేటా చైత్రమాసం శుక్ల పక్షం ఏకాదశి రోజున భువనేశ్వరీ సమేత లక్ష్మణేశ్వర స్వామి (శివ, పార్వతుల) కల్యాణం జరపడం ఆనవాయితీ గా వస్తోంది. ఈ నెలరిన స్వామి వారి కల్యాణోత్సవాన్ని ఉపమాక, నక్కపల్లి గ్రామాల పెద్దలు,భక్తుల సహకారంతో నిర్వహిస్తామని ఉపమాక వెంకన్న ఆలయ మాజీ చైర్మన్ కొప్పెలెట్టి బుజ్జి తెలిపారు.

వేసవి త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా బోర్లు ఏర్పాటు

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- వేసవికి గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చోట త్రాగునీటి బోర్లు ఏర్పాటు చేస్తున్నామని జెడ్పిటిసి దొండా రాంబాబు తెలిపారు. సోమవారం పద్దాదిలో త్రాగునీటి బోర్లె నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్దాది మేజర్ పంచాయతీకి 10 బోర్లను తన జడ్పిటిసి గ్రాంట్ నుండి మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామంలో అవసరమైన చోట ఆయా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు అందరికీ ఉపయోగపడే చోట నిర్మిస్తున్నామన్నారు. తన జడ్పిటిసి గ్రాంట్ నిధులను ఎక్కువగా త్రాగునీటి బోర్లె ఏర్పాటుకే వెచ్చిస్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణ మూర్తి, విఆర్ఓర్ పేట సర్పంచ్ విజయకుమార్, నాలం రామునాయుడు, చింతల శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

వీసీ అందరికీ న్యాయం చేయాలి: పరిరక్షణ సమితి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ఆంధ్ర యూనివర్సిటీ సిఏఎస్‌లో జరిగినటువంటి ప్రమోషన్లలో అందరికీ కూడా న్యాయం చేయాలని ఎలిజిబిలిటీ ఉండి మిగిలిన వారికి తక్షణమే మరొక నోటిఫికేషన్ విడుదల చేయాలని పరిరక్షణ సమితి అధ్యక్షుడు సురేష్ మీనన్ కోరుతున్నారు. అట ఈ విషయంలో చర్చలు తీసుకోవాలని సమితి సభ్యులు కోరుతున్నారు అదే రకంగా ఆంధ్ర యూనివర్సిటీలో బ్రైం అయినా కొనసాగుతున్న ఎడిబిడ్ ఫ్యాకల్టీని పంపించే విషయంలో ఆట వాళ్ళు తగిన చర్చలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరడం జరుగుతుంది. ఈ విషయమై ఆట మౌనంగా ఉండటం కూడా వారు ఇక్కడ కొనసాగటానికి ఒక కారణంగా తెలుస్తుంది. ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ పదవిని ప్రొఫెసర్ . ప్రసన్న శ్రీ రావలసి ఉన్న ప్రొఫెసర్ కర్మాకర్ కి నియమించటం. ఆట మౌనంగా ఉండటం మనకే తెలిసిన విషయమే. ఖరగ్పూర్ ఐఐటీ నుంచి ఆంధ్ర యూనివర్సిటీకి వి సీగా వచ్చినటువంటి ప్రొఫెసర్ రాజశేఖర్ గారు అందరికీ కూడా న్యాయం జరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరటం జరుగుతుంది.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- జి మాడుగుల మండలం వంతల పంచాయతీలోని వేలంగపుపు గ్రామంలో 200 మీటర్లు సిమెంట్ రోడ్డు పనులు సర్పంచ్ జి పద్మ సోమవారం నాడు ప్రారంభం చేశారు. కార్యక్రమం లో వైస్ ఎంపీపీ వంతాల కళ్యాణి, వైస్ సర్పంచ్ పి తిరుపతమ్మ, మాజీ. సర్పంచ్. జి కొండబాబు. టిడిపి సీనియర్ నాయకులు వి కృష్ణమూర్తి నాయుడు. మాలనాయుడు వార్డు మెంబర్ జి చిన్న, రాజులమ, జయసుధ, పైసా కార్యదర్శి పి మహేష్,కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా రాచకొండ బాల చెల్లమ్మ జాతర

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- జి మాడుగుల మండలం బోయతిలి మర్రి గరువు వెలసిన శ్రీ రాచకొండ బాల చెల్లమ్మ తల్లి జాతర ఘనముగా నిర్వహించారు. మొదటిరోజు శుక్రవారం నాడు అమ్మవారి ఘటాలను బొయితెలి గ్రామంలో కొలువు తీర్చగా శనివారం నాడు కొత్త అమావాస్య కావడంతో బోయ తిలి గ్రామం నుంచి పూజారి ఆధ్వర్యంలో అమ్మవారి ఘటాలతో రాచకొండ బాల చెల్లమ్మ తల్లి ఆలయం వరకు భారీ డిశేగింపుతో వెళ్లి సమర్పించారు..అలాగే భారీ స్థాయి లో భక్తులు. ఆంధ్ర. తో పాటు ఒడిశా రాష్ట్ర ము నుంచి వచ్చి మొక్కుబడులు తీర్చు కున్నారు. కార్యక్రమంలో పూజారి తో పాటు తమర్బా కొండాల రావు మత్స్య రాసా వరహాలు రాజు. ఎం పి పి లోబోరి. అప్పలరాజు. మత్స్య రాస పెంటం రాజు మాజీ సర్పంచులు టి రాంబాబు. కిదారి బీమ్ బాబు కిదారిరవేమేష్ స్థానికుల భారీ స్థాయిలో ప్రజలు పాల్గొన్నారు. అలాగే పండగ సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. మూడురోజులు పాటు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే క్రికెట్ వాలీబాల్ నిర్వహించి గెలుపొందిన జట్టుకు ఆదివారం రాత్రి బహుమతాను అందజేశారు.

శాంతి ర్యాలీ

అరకులోయ, (విశాఖ సమాచారమ్):- అరకు లోయలో యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల ఘన నివాళి. జీసీసీ పెట్రోల్ బంక్ దగ్గర నుండి శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంఆర్ఓ ఆఫీస్ కూడలి వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 500 మంది పాల్గొన్నారు ఈ సందర్భంగా యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ప్రసాద్ పాల్, మరియు సెక్రెటరీ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతికి కారణాలను తెలపాలని వారిని శిక్షించాలని, క్రైస్తవులకు క్రీస్తు సేవకులకు భద్రత కల్పించాలని శాంతి ర్యాలీ నిర్వహించారని.

శరవేగంగా రామలయం నిర్మాణ పనులు

గొలుగొండ, (విశాఖ సమాచారమ్):- మండలంలోని కొత్త మల్లంపేట గ్రామంలో రామలయం నిర్మాణ పనులు గత 5 సంవత్సరాల నుండి నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఎట్టకేలకు గ్రామ ప్రజలు సహకారంతో రామలయం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించడం కోసం పనులు పూర్తి చేస్తున్నారు అని గ్రామస్తులు తెలిపారు.

కొవ్వూరు, (విశాఖ సమాచారమ్):- జనసేన నాయకులు , మాజీ ఎమ్మెల్యే టి. వి. రామారావు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ జెఎసికి సమావేశంలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అలయం వద్ద భక్తలకు మజ్జిగ పంపిణీ

గొలుగొండ, (విశాఖ సమాచారమ్):- లింగంపేట నూకాలమ్మ అమ్మవారు గుడి వద్ద దొన్నూ సీతమ్మ మజ్జిగ పంపిణీ కార్యక్రమం జనసేన పార్టీ కూటమి నాయకుల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వరలక్ష్మి, జనసేన పార్టీ సర్పిపల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఉడి చక్రపర్తి జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లాడు సురేష్, గొలుగొండ మండలపార్టీ అధ్యక్షులు గందెం దొరబాబు, గొలుగొండ మండల ప్రధాన కార్యదర్శి సలారుల ప్రసాద్ బాబు, సీనియర్ నాయకులు రేగుబాల్ల శివ పలువురు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లా కు విచ్చేసిన యువ మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ **అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)**

వారం రోజులుగా త్రాగునీటి కొళాయిలో కలుషిత నీరు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):- ఉద్దంపురం గ్రామం లో మంచి నీటి కుళాయి నీరు గత వారం రోజులుగా నీరు పచ్చగా రావటం, మట్టి వాసన రావటం జరిగింది. దీని మీద సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను గ్రామం లో ఇంటి ఇంటి కుళాయి లు వాటర్ ను చూపించి తక్షణ చర్యలు తీసుకోమని, ప్రజలు అపరిశుభ్రమైన నీరు వల్ల చాలా ఇబ్బంది పడటం, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి అని చెప్పటం జరిగింది, దీని పై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ లు భవిష్యత్తు లో ఇటువంటి సమస్య రాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో భాగం గా టీ డి పి గ్రామ అధ్యక్షులు తుమ్మల వెంకట రమణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ శిష్టా, జనసేన నాయకులు బొద్దా రాజు, కొంతమ్ వీరబాబు టీడీపీ నాయకులు, కొంతమ్ బుజ్జి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు ఖండించండి!

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):- నారా లోకేష్ అచ్యుతాపురం రోడ్డు వెడల్పు శంకుస్థాపనకు వస్తున్న సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్ రామును కట్రి అప్పారావును కె స్వామి నాయుడును మందస్తుగా అరెస్టులు చేయాడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న సోమవారం ఒప్రకటనలో తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ అచ్యుతాపురం రోడ్డు శంకు స్థాపనకు వస్తున్న కారణంగా రెండు రోజులు ముందు నుండే సిపిఎం నాయకులకు, నిర్వాసితులు నాయకుల ఇళ్లకు వెళ్ళి గృహనిర్బంధం చేయడం, ఫోన్లు చేసి బెది రించడం, ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక చర్యని అన్నారు. ప్రజల తరుపున పోరాడుతున్న సిపిఎం నాయకులపై కక్షపూరితంగా వ్యవహరించి నిర్బంధం చేసి ఉద్యమాలను అణిచివేయడం, మూర్ఖత్వమన్నారు. ఉద్యమాలపై నిర్బంధాలు మానితే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు గతంలో నారాలోకేష్ పర్యాటన సందర్భంగా, నాయకులు పర్యాటనకు వచ్చినప్పుడు ప్రజాసంఘాలు నాయకులను సిపిఎం కార్యకర్తలను అరెస్టులు చేయ బోమని అలా చేసినందుకు క్రామేడ్లుకు క్షేమాపాన చేబుకున్నామని ప్రకటించడం జరిందని గర్తు చేసారు,మరి అమాట ఈరోజు ఎక్కడకు పోయిందని,ప్రశ్నించారు నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించకుండా రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ రోడ్డుకు శంకుస్థానన చేయడం పేద ప్రజలకు తీవ్ర అన్యాయాం చేయడమేనని అన్నారు,రోడ్డు నిర్మాణం కోసం పేద ప్రజల భూములు,ఇళ్లలు తీసుకొని ఎస్ఇజెడ్ కంపెనీల లాభాల కోసం కూటమి ప్రభుత్వం పని చేయడం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని తుంగ లోతొక్కడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము అధికారం లోకి వచ్చిన వెంటనే జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా చేస్తున్న భూసేకరణలను నిలువుదల చేసి పేదల పక్షాన నిలబడతామని చెప్పి అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వ మాట తప్పుతున్నారని, తెలిపారు. ఇప్పటికైనా అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, ఫ్యాక్టేజీ చెల్లించి, టిడిఆర్ బాండ్లు స్థానంలో నగదు రూపంలో పరిహారం ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ ప్రకారం భూములు, ఇళ్లు, షాపులు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించాలి. రోడ్డుకి ఇరువైపుల చిరువ్యాపారం చేసుకుంటున్న వారు ఈ రోడ్డు విస్తరణ కారణంగా ఉపాధి కోల్పోతున్నారని.వారికి ఉపాధి, పునరావాసం కల్పించాలని మందస్తు అరెస్టు చేయబోమని నారా లోకేష్ మాటలు నిల బెట్టుకోవాలని వెంకన్న డిమాండ్ చేస్తుంది అని తెలిపారు.

నగరాన్ని గాలికొదిలేసి..

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- విశాఖ మహా నగరపాలక సంస్థ(జీవీఎంసీ)కి ప్రస్తుతం కమిషనర్ లేరు. ఇలాంటి సమయంలో మేయర్‌గా ఉన్న గొలాగాని హరి వెంకట కుమారి కీలకమైన వ్యవహరించాల్సి ఉంది. ఉదయం నగరంలో వార్డులు, కాలనీలు సందర్శించి పారిశుద్ధ్యం, అాగనీటి సరఫరా, వీధి దీపాలపై ఆరా తీసి సమస్య పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది. అలాంటి సమయంలో జీవీఎంసీని గాలికొదిలేసి మేయర్, డిప్యూటీ మేయర్‌తో సహా కొంత మంది కార్పొరేటర్లతో వైకాపా క్యాంపు రాజకీయాలకు తెరలేపడం గమనార్హం.

అటకెక్కిన పారిశుద్ధ్యం: రెండు నెలల క్రితం కమిషనర్ సంపత్‌కుమార్ బదిలీ అయిన తర్వాత నగరంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. కమిషనర్ ఉన్న సమయంలో మేయర్‌తో కలిసి నిత్యం ఉదయం 5-7గంటల వరకు క్షేత్రస్థాయిలో వార్డు, కాలనీలు సందర్శించేవారు. పారిశుద్ధ్య కార్మికుల ఐయోమెట్రిక్ తనిఖీలు, గెడ్డలు, కాల్వలు అధ్వానంగా ఉన్నచోట పరిశీలించి పరిష్కారం చేసేవారు. ఈ సమయంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జోన్ సహాయ వైద్యాధికారి పర్యటనలో ఉండేవారు. ఇప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఏ అధికారీ వెళ్లడం లేదు. కమిషనర్, మేయర్ ఇద్దరూ అందుబాటులో లేకపోవడంతో నగరంలో పారిశుద్ధ్యం పడకేసింది. ఒకవైపు స్వచ్ఛసర్వేక్షణ్-2025కు ర్యాంకు ఇవ్వడానికి కేంద్రం ప్రభుత్వం పంపిన ప్రత్యేక బృందం సర్వే చేస్తుండగా, ఈ సమయంలోనూ పారిశుద్ధ్యం అధ్వానంగా మారడంతో నగర ర్యాంకుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

ఆగమేఘాలపై అందుకే. : జీవీఎంసీ బడ్జెట్ రూ.4,601 కోట్లకు పాలకవర్గం ఆమోదించింది. వాస్తవానికి ఈ బడ్జెట్ ఆమోదానికి మేయర్ అందుబాటులో లేకపోతే, కోరం 33 మంది సభ్యులలో ఒకరిని తాత్కాలిక మేయర్‌గా ఎన్నుకుని బడ్జెట్ ఆమోదం చేసుకునే అవకాశం ఉంది. ఈ విషయం తెలుసుకున్న మేయర్, డిప్యూటీ మేయర్లు ఆగమేఘాలపై బెంగళూరు శిబిరం నుంచి వచ్చారు తప్ప, నగర ప్రజలపై ఎలాంటి ప్రేమ లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నేడో, రేపో తిరిగి మళ్లీ ఈ ఇద్దరూ వైకాపా శిబిరానికి వెళ్లనున్నారు.

హడావుడి శిబిరం ఎందుకో?: మేయర్‌పై అవిశ్వాసం పెట్టడానికి అవసరమైన సంఖ్యా బలం దగ్గరకు కూటమి వచ్చే వరకు ఉండి, ఆ తర్వాత ఆగమేఘాలపై వైకాపా క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. మొత్తం 111లో కూటమికి 73, సీపీఎ, సీపీఐ కలిపి రెండు ఉండగా, వైకాపాకు ఎక్స్‌అఫిషియో మెంబర్లతో కలుపుకొని బలం 36 ఉంది. ఇందులో బెంగళూరు శిబిరానికి వెళ్లింది 27 మంది మాత్రమే. శిబిరంలో ఉన్న ఈ 27 మందిలో కొందరు కూటమి పార్టీ నేతలతో టచ్‌లో ఉన్నట్లు సమాచారం.

డిప్యూటీ మేయర్లపైనా అవిశ్వాసం: మేయర్‌పై అవిశ్వాసం పెట్టి కలెక్టర్‌ను కలిసిన కూటమి నేతలు తాజాగా డిప్యూటీ మేయర్లపైనా అవిశ్వాసానికి అడుగులు వేస్తున్నారు. వైకాపాకు చెందిన డిప్యూటీ మేయర్లు సతీష్, శ్రీధర్‌లపై అవిశ్వాసం పెట్టేందుకు సంతకాలు సేకరిస్తున్నారు. త్వరలో జిల్లా కలెక్టర్‌కు లేఖ సమర్పించే అవకాశం ఉంది. ఈ పదవులకు కూటమిలో కొందరు పోటీ పడుతున్నారు. శాసన సభ్యులు సామాజికవర్గాల వారీగా కొందరు కార్పొరేటర్లను సిఫార్సు చేస్తున్నట్లు సమాచారం.

ఘనంగా ముగిసిన ఆకెళ్ళ నాటికల ఉత్సవాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- పట్టణంలోని గవరపాలెం లో ఉన్న వివి రమణ రైతు భారతిలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న జ్యోతి సరళ స్మారక కళా పరిషత్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ కథా రచయిత ఆకళ్ళ సూర్యనారాయణ విరచిత నాటికల ఉత్సవాలు ఆదివారం రాత్రి ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పార్టీ రచయిత ఆకెళ్ళ రచించిన ఆరు నాటికలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మూడు రోజులు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన నాటికలు ప్రేక్షకులను అలరించాయి. శుక్రవారం పెద్దలకు మాత్రమే, సహ ప్రయాణం, జీవన వేదం, జరుగుతున్న కథ, ఆదివారం రాత్రి రేపటి శత్రువు కొత్త సైన్యం నాటికలు ప్రదర్శింపబడ్డాయి. డైమండ్ హిట్స్ మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సొజన్యంతో నాటిక ప్రదర్శనలను నిర్వాహకుడు పి. సి హన్ నాయుడు నిర్వహించారు. నాటికి పోటీలను మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ప్రారంభించారు. నాటికలు ముగింపు కార్యక్రమంలో లీడర్ వ్యవస్థాపకుడు వివి రమణమూర్తి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్ పాల్గొన్నారు. వీరితోపాటు సీనియర్ నటులు దర్శకుడు బి ఎం రెడ్డి, ఎస్టీకార్ లిటరేట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కట్రి దివాకర్ రావు, నాటిక పోటీల నిర్వహకుడు కే యం నాయుడు, జిల్లా బాడీ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షుడు శిలపర శెట్టి బాబి, దేవరుడు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

కె. కోటపాడు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గోపి నాగేశ్వరరావు

కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- మండల కేంద్రం కె. కోటపాడు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గోపి నాగేశ్వరావు ఎన్నికయ్యారు. గోపి నాగేశ్వరరావు నియమిస్తున్నట్లు పార్టీ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది అని సోమవారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా గోపి నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దోళల లక్ష్మి నరసింహ మూర్తి, మరియు కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ, పార్టీని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. పార్టీ అదేశాలను అనుసరిస్తూ ప్రజల్లో పార్టీని విస్తృతపరచాలని దృఢంగా ముందుకు వెళ్లానని ఆయన అన్నారు. కోటపాడు జనసేన పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడిగా నియమించిన నూరిపెట్టి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నాకు అప్పగించిన బాధ్యతలను ఉపాధ్యక్షుడిగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు అధ్యక్షుడితో సమన్వయం చేసుకుంటూ పవన్ కళ్యాణ్ చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని టిడిపి నాయకులు రెడ్డి అప్పారావు, సహదేవుడు. రాజేష్ బాల గణేష్ రాకేష్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి పదవీ విరమణ

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):- మండలం,లో గల ముసిడిపల్లి గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ శ్రీమతి మతల దేముడమ్మ అధ్యక్షతన ముసిడిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ లెక్కల లింగన్న ఉద్యోగ విరమణ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు దింతల బుల్లిలక్ష్మి, దేవరాపల్లి మండల జడ్పీటీసీ కట్రి సత్యం ,దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు విచ్చేసి వారి దంపతులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయందం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ వారు ప్రజలు అందించిన సేవలు చాలా గొప్పవిషయం అని తద్వార అందరి మన్ననలు పొందారు అని రాసున్న రోజుల్లో మీరు మీ కుటుంబం భగవంతుని అనుగ్రహంతో మంచి ఆయురారోగ్యంతో శేష జీవితం కొనసాగించాలి అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో కె.ఏం. పాలెం సర్పంచ్ గంధం రామకృష్ణ ,డిప్యూటీ తహసీల్దార్ త్రిమూర్తులు ,బోడవరం మండల లైన్ ఇన్స్పెక్టర్ లెక్కల తాతబాబు ,గ్రామ రెవిన్యూ అధికారి శ్రీ ఈర్లే గంగనాయుడు, ఏ.కొత్తపల్లి విశ్రాంతి రెవిన్యూ అధికారి గనివాడ ఆచారి, ముసిడిపల్లి ఎంపీటీసీ బొడ్డు లక్ష్మి ,గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు అప్పారావు,మతల సాంబమూర్తి, బొడ్డు నారాయణమూర్తి, పోతల సత్యం, కూనిరెడ్డి శివ, చీపురుపల్లి శ్రీరామ్, బొడ్డు అప్పారావు మాస్టర్ , కొల్లి వెంకటరావు, గొల్లి నాయుడు, రెడ్డి మహేష్, రావాడ రమేష్ ,బొడ్డు అచ్చుతరావు , గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై బాల బాలికలకు అవగాహన సదస్సు

విజయనగరం, (విశాఖ సమాచారమ్):- సోమవారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ స్కూల్) , నెల్లిమర్ల మండలంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్.పద్మావతి, మహిళా కోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలను ఉద్దేశించి ప్రస్తుత రోజుల్లో బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలని వారి పట్ల ఎవరైనా అనుచితంగా గాని అసభ్యంగా గాని ప్రవర్తించిన యెడల ముందుగా తల్లిదండ్రులకు, ఛార్జ్ టీచర్కు తెలియజేయాలని సూచించారు. 2012లో ఏర్పడిన పిఓక్సొ చట్టం గురించి వివరంగా తెలియజేశారు, No, Go, Tell, అనే మూడు ముఖ్యమైన టెక్నిక్స్ గురించి వారి బాలికలకు తెలియజేశారు. బాలికల పట్ల లేదా బాలురు పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తించిన ఎదల వెంటనే స్పందించి తల్లిదండ్రులకు గాని స్కూల్ టీచర్లకు గాని ఫిర్యాదు చేయాలని సూచించారు ఈ విషయంలో బాల బాలికలకు న్యాయవ్యవస్థ ఎప్పుడు అండగా ఉంటుందని ఏ సమయంలోనైనా దీనికి సంబంధించి ఫిర్యాదు చేయవచ్చని మరియు బాలల హక్కులను కాపాడడానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. 18 సంవత్సరములు లోపు ఉన్న బాల బాలికలు చదువుయందు దృష్టి నిలపాలని తెలియజేశారు బాలబాలికలపై ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వారి పట్ల కఠినమైన శిక్షలు ఉంటాయని తెలియజేశారు.18 సంవత్సరం లోపు ఉన్న విద్యార్థులకు బాల్య దశ నుంచే రాజ్యాంగం పట్ల కొన్ని సామాన్యమైన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు . విద్యార్థులు చిన్నతనం నుంచే తల్లిదండ్రుల పట్ల ఉపాధ్యాయుల పట్ల గౌరవంతో మెలగాలని నైతిక విలువలు నేర్చుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బాలల హక్కుల ఫోరం జిల్లా కన్వీనర్ పి చిట్టయ్య గారు, వైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ శ్రీ ఎన్ చిట్టి బాబు గారు, నెల్లిమర్ల ఎస్సై బి.గణేష్ కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపాల్ బి ఉమా, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన పార్టీ లోకి జుత్తాడ వైసిపి సర్పంచ్

చోడవరం, (విశాఖ సమాచారమ్):- చోడవరం నియోజకవర్గం చోడవరం మండలం జుత్తాడ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ దొడ్డి ప్రసాద్ చోడవరం నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పెందుర్తి ఎంఎలిఏ పంచకర్ల రమేష్ బాబు చేతులమీదుగా ఈ రోజు జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు.ప్రసాద్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైస్సార్సీపీ మద్దతు దారునిగా సర్పంచ్ గా ఎన్నికయ్యానని అయితే వైస్సార్సీపీ ప్రభుత్వంలో గ్రామంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యలేక పోయామని, ప్రజలకు సేవలు అందించలేకపోయానని కేవలం ఉత్పన విగ్రహాల్లాగా మిగిలామని అన్నారు ల.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జనసేన పార్టీ అధినేత పంచాయితీ రాజ్ శాఖా మాత్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పల్లెకు పండగ వాణాపరజాన్ని తీసుకు వచ్చే విధంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్న తరుణం లో జనసేన పార్టీ విధానాలకు ఆకర్షితులై జనసేన పార్టీ లో జాయిన్ అయ్యామని అయన అన్నారు. జుత్తాడ గ్రామ సర్పంచ్ తో పాటు నాయకులు కట్రి రామకృష్ణ , దొడ్డి రామారావు ,బొడ్డేల నాయుడు దొడ్డి జాశ్వంత్ జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లం రామప్పారావు, చప్పగడ్డ శ్రీను,తెలుగు చర్ల మహేష్, నర్స సరోజ, పోతల అప్పారావు,పీలా మహేష్ ,ఆదారి మాలినాయుడు, అడ్డూరి శ్రీను , పోలేపల్లి శీను, దోకల మోహన్ పాల్గొన్నారు.

క్రీడా సమాచారమ్

సీఎస్కేకు వరుస షాక్‌లు

ఎక్కడ తేడా కొడుతోంది?

ధోనీ జట్టులో ఉంటే చాలని మురిసిపోయిన అభిమానులు తమ అభిమాన జట్టు వరుసగా ఓడిపోవడంతోఆందోళన వ్యక్తమవుతోంది. 'ఆరో' టైటిల్ భాతాలో వేసుకోవాలంటే సమస్యల నుంచి బయటపడాల్సిందే. ఐదుసార్లు ఛాంపియన్.. ధోనీ స్పెషల్ ఎట్రాక్షన్.. విజయంతోనే ఐపీఎల్ 2025 సీజన్ స్టార్ట్.. అంతా బాగుందనుకున్న చెన్నై సూపర్ కింగ్స్ కు వరుసగా రెండు షాకిలు. 'ఆరో' టైటిల్ రేసును ఎక్కిరీతో మొదలుపెట్టిన సీఎస్కే ఒక్కసారిగా వెనకబడిపోతోంది. పైకి జట్టు అంతా బాగున్నా.. సమస్యలు చుట్టుముట్టాయి. అవేంటో ఓసారి చూద్దాం.

పవర్ ప్లేలో ప్రత్యర్థి దూకుడు..

జట్టులో ఫీకరమైన హిట్టర్లు లేరు. అలాగని సరైన బ్యాటింగ్ లైనప్ కాదా? అంటే అదేం కాదు. నాణ్యమైన క్రికెట్ ఆడే ప్లేయర్లు ఉన్న జట్టు చెన్నై సూపర్ కింగ్స్ . బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలను చూస్తే అంతా బాగుండే అనిపించినా.. మ్యాచ్‌లు జరిగేకొద్దీ లోటుపాట్లు బయట పడుతున్నాయి. టీ20లో పవర్ ప్లే ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఐపీఎల్‌లో ప్రతి జట్టూ దూకుడుగా ఆడి పరుగులు రాబట్టాలని చూస్తుంటుంది. బంతి పాతబడితే స్పిన్‌కు అనుకూలంగా మారుతుంది. అప్పుడు పరుగులు చేయడం కష్ట మవుతుంది. చెన్నై బ్యాటర్లు విఫలమైన తీ విభాగంలో మాత్రం.. ప్రత్యర్థులు ఆధిపత్యం ప్రదర్శించారు. కనీసం 9 నుంచి 10 రన్‌రేట్‌తో సీఎస్కే బౌలర్లు పరుగులు ఇచ్చేశారు. రవిచంద్రన్ అశ్విన్ ఈసారి తేలిపోతున్నాడు. మూడు మ్యాచుల్లోనూ భారీగానే పరుగులు సమర్పించాడు. 9 ఓవర్లు వేసి 2 వికెట్లు తీసి 89 పరుగులు ఇచ్చాడు.

ఉదాహరణకు తాజాగా జరిగిన రాజస్థాన్ మ్యాచ్‌ను తీసుకుంటే.. పవర్‌ప్లేలో ఆ జట్టు 79 పరుగులు చేసింది. ఆ తర్వాత మిగతా 14 ఓవర్లలో 103 పరుగులు మాత్రమే చేయగలిగింది. అంటే తొలి 6 ఓవర్లలో భారీగా పరుగులు ఇస్తున్న చెన్నై బౌలర్లు.. తర్వాత మాత్రం కట్టడి చేయగలుగుతున్నారు. అదే పవర్ ప్లేలోనూ పరుగుల ప్రవాహానికి అడ్డుకట్ట వేస్తే గ్యారంటీగా విజయం సాధించేదని క్రికెట్ విశ్లేషకుల మాట. గత రెండు మ్యాచుల్లో విఫలమైన ఆల్‌రౌండర్ సామ్ కరన్‌ను ఈసారి పక్కనపెట్టి జేమీ ఓవర్టన్‌ను తీసుకుంది. అతడూ ధారాళంగానే పరుగులు (2 ఓవర్లలో 30 రన్స్) సమర్పించడం సీఎస్కేకు తలనొప్పిగా మారింది. పవర్ ప్లే తర్వాత.. పతిరణ, నూర్ అహ్మద్, రవీంద్ర జడేజా మాత్రమే పరుగులు కట్టడి చేస్తూ వికెట్లు తీస్తోన్న బౌలర్లు. బౌలింగ్‌లో మెరుగుకావాల్సిన అవసరం చాలా ఉందనేది కాదనలేని సత్యం.

ఓపెనింగ్ ఎక్కడ? మిడిలార్డర్ కీలకం..

11, 8, 0.. ఇవీ చెన్నై ఆడిన మూడు మ్యాచుల్లో ఆ జట్టు ఓపెనింగ్ పార్టనర్‌షిప్. వన్‌డౌన్‌లో వస్తోన్న కెప్టెన్ రుతురాజ్ పై ఒత్తిడి ఉన్నా రెండు హాఫ్ సెంచరీలు చేశాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రాహుల్ త్రిపాఠి ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నాడు. గత సీజన్ వరకు ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన రుతురాజ్ మళ్లీ అదే స్థానంలోకి వస్తే బాగుంటుంది. దేవన్ కాన్వేతో కలిసి రుతురాజ్ అద్భుతమైన పార్టనర్‌షిప్‌లు నిర్మించారు. ఇక మిడిలార్డర్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీపక్ హూడా, సామ్ కరన్ తొలి రెండు మ్యాచుల్లో విఫలమయ్యారు. గత రెండు సీజన్లలో దీపక్ హూడా ఆటతీరును గమనిస్తే అత్యంత దారుణంగానే ఉంది. 23 మ్యాచుల్లో కేవలం 229 పరుగులు మాత్రమే చేశాడు. అయినా అతడిపై నమ్మకం ఉంచి సీఎస్కే అవకాశం ఇచ్చింది. దానిని నిలబెట్టుకోలేకపోయాడు. ఇక ఆల్‌రౌండర్ పాత్రలో న్యాయం చేస్తాడని ఊహించిన సామ్ కరన్ కూడా రెండింట్లోనూ తేలిపోయాడు. దీంతో వారిని పక్కనపెట్టి ఓవర్టన్, విజయ్ శంకర్‌ను తీసుకున్నా ఫలితం మాత్రం అనుకూలంగా లేదు. వీరిద్దరూ విఫలమై నిరాశపరిచారు. సీఎస్కే మేనేజ్‌మెంట్ ముందున్న తొలి సవాల్ మిడిలార్డర్‌ను చక్కదిద్దడమే. లేకపోతే రవీంద్ర జడేజా, దూబెపై అదనపు ఒత్తిడి పడుతోంది.

ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌పై..

గత సీజన్‌లో 8వ స్థానంలో వచ్చిన ధోనీ ఆఖర్లో సిక్స్‌లు కొట్టి అభిమానులను అలరించాడు. ఇప్పుడూ ఇదే ప్లేస్‌లో ఆడటంపై మాత్రం సీఎస్కే ఫ్యాన్స్ నుంచే విభిన్నమైన కామెంట్లు వినిపిస్తున్నాయి. అప్పుడంటే మోకాలికి శస్త్రచికిత్స చేయించుకోవడం వల్ల ఆడటం కష్టమని లోయర్ ఆర్డర్‌కే పరిమితమయ్యాడు. అదీనూ ఇంపాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే బరిలోకి దిగాడు. ఈసారి ఐపీఎల్‌లో అలా కాదు. వికెట్ కీపింగ్‌లో చురుగ్గా ఉంటూ అద్భుతమైన స్టంపింగ్‌లను చేయడం చూశాం. దాదాపు 20 ఓవర్లపాటు మైదానంలోనే ఉండేంత ఫిట్‌నెస్ సాధించాడు. అలాంటప్పుడు బ్యాటింగ్‌లోనూ కనీసం ఐదు లేదా ఆరో స్థానంలో వస్తే జట్టు ఓటమి నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువనేది క్రికెట్ విశ్లేషకుల మాట. రాజస్థాన్‌తో మ్యాచ్‌లో ఏడో స్థానంలో వచ్చిన ధోనీ 11 బంతుల్లో 16 పరుగులు చేశాడు. ఆఖరి ఓవర్‌లో హెట్‌మయెర్ అద్భుతమైన క్యాచ్ పట్టడంతో పెవిలియన్‌కు చేరాడు. లేకపోతే మ్యాచ్‌ను ముగించేవాడే. మునుపటి 'ఫినిషర్'ను చూసేవాళ్లమేననేది మ్యాచ్‌ను చూసినవారికి అర్థమై ఉంటుంది.

ఫీల్డింగ్‌లో తీసికట్టే..!

చెన్నై జట్టులో ధోనీ వికెట్ కీపింగ్ గురించి అంతా మాట్లాడుకుంటారు. మెరుపు వేగంతో స్టంప్‌ను పడగొట్టాడు. అలాంటి జట్టులో ఫీల్డింగ్ నైపుణ్యం కలవరానికి గురిచేస్తోంది. ఈ అంశంలో తాము ఎంతో మెరుగుపడాలని కెప్టెన్ అన్నాడంటే ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాజస్థాన్ పోరులో కనీసం 20 పరుగులు అదనంగా ఫీల్డింగ్ వల్లే వచ్చాయి. ఒకవేళ అక్కడ కట్టడి చేసి ఉంటే ఆరు పరుగుల ఓటమి ఎదురయ్యేదే కాదు.

ధోనీ అత్యంత విలువైన క్రికెటర్

బ్యాటింగ్ ఆర్డర్‌పై మరోసారి ఫ్లెమింగ్ స్పష్టత

ఇంటర్నెట్ డెస్క్: ధోనీ ఎందుకు ఇలా దిగువ లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు రావడమనేది అందరిలోనూ మెదిలే సందేహం. రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం సీఎస్కే కోచ్ ఫ్లెమింగ్ దానికి స్పందించాడు. గత మూడు మ్యాచుల నుంచి ఒకటే ప్రశ్న.. ఎంఎస్ ధోనీ ఎందుకు ఆరో స్థానంలోపు బ్యాటింగ్‌కు రావడం లేదు?. ఇప్పటికే ఈ ప్రశ్నకు చెన్నై సూపర్ కింగ్స్ ప్రధాన కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ సమాధానం ఇచ్చాడు. అయినా, మీడియా నుంచి మరోసారి ఎదురైంది. దానికి స్పందిస్తూ ఫ్లెమింగ్ స్పష్టతనిచ్చాడు. రాజస్థాన్‌తో మ్యాచ్‌లో ధోనీ ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. అంతకుముందు బెంగళూరుతో పోరులో 8వ స్థానంలో ఆడాడు.

"మ్యాచ్ పరిస్థితితోపాటు ధోనీ ఫిట్‌నెస్‌ను దృష్టిలోఉంచుకొని నిర్ణయం తీసుకుంటాం. రెండేళ్ల కిందట మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. అతడి ఫిట్‌నెస్‌పై పూర్తి అవగాహన ఉంది. మైదానంలో చురుగ్గానే ఉన్నప్పటికీ.. బ్యాటింగ్ విషయంలో మాత్రం 10 ఓవర్లపాటు ఆడుతూ పరుగెత్తడం చాలా కష్టం. మ్యాచ్ పరిస్థితిని బట్టి ఆర్డర్‌లో కాస్త ముందుకు వస్తాడు. అలాగని సగం ఇన్నింగ్స్ ఉన్నప్పుడు క్రీజ్‌లోకి రాలేడు. యువ క్రికెటర్లకు అవకాశం కల్పించాల్సిన అవసరమూ ఉంది" అని ఫ్లెమింగ్ తెలిపాడు.

భారం అవుతున్నాడా?

సీఎస్కేకు ధోనీ భారంగా మారుతున్నాడా? అనే ప్రశ్నపై ఫ్లెమింగ్ ఆసహనం వ్యక్తంచేశాడు. గతేడాదే దీనిపై స్పష్టత ఇచ్చినట్లు గుర్తు చేశాడు. "మాకు అత్యంత విలువైన ప్లేయర్ ఎంఎస్ ధోనీ. నాయకత్వం, వికెట్ కీపింగ్ విషయంలో కీలకం. అలాంటి ప్లేయర్‌ను తొమ్మిది లేదా పది ఓవర్లు ఆడించాలని మేం అనుకోవడం లేదు. అతడి ఫిట్‌నెస్ సరిపోదని మాకు తెలుసు. అందుకే, 14 ఓవర్ల నుంచైనా బ్యాటింగ్‌కు వెళ్లేలా సన్నద్ధం చేస్తున్నాం. అయితే, ధోనీ ఆర్డర్‌లో ఉన్నవారిని బట్టి నిర్ణయాలు ఉంటాయి" అని ఫ్లెమింగ్ వెల్లడించాడు.

వారి నిర్ణయం ప్రకారమే వన్‌డౌన్..

నా బ్యాటింగ్‌లో అదే మార్పు: నితీశ్ రాణా

ఇంటర్నెట్ డెస్క్: వరుసగా రెండు మ్యాచుల్లో విఫలమైన ప్లేయర్‌ను పక్కన పెడతారు. కానీ, తనపై నమ్మకం ఉంచిన మేనేజ్‌మెంట్ తలెత్తుకొనేలా చేశాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకువచ్చి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. గత ఐపీఎల్ ఎడిషన్ వరకూ కేకేఆర్‌కు ప్రాతినిధ్యం వహించిన నితీశ్ రాణా.. గత మెగా వేలం అనంతరం రాజస్థాన్ రాయల్స్‌కు వచ్చాడు. తొలి రెండు మ్యాచుల్లో విఫలమైన అతడిపై మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచింది. అప్పుడు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్ 8, 11 పరుగులు చేశాడు. అతడిని వన్‌డౌన్‌లో పంపించిన మేనేజ్‌మెంట్ ఫలితం రాబట్టింది. చెన్నైపై నితీశ్ 36 బంతుల్లోనే 81 పరుగులు రాబట్టాడు. దీంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. తన బ్యాటింగ్‌లో కొన్ని మార్పులు చేసుకోవడం వల్లే ఇది సాధ్యమైందని నితీశ్ వెల్లడించాడు.

"ఈ పిచ్‌పై కొత్త బంతితో బౌలింగ్ చేసినప్పుడే దూకుడుగా ఆడేందుకు అవకాశం ఉంటుంది. పరుగులు చేయడం సులువు. పాతబడితే మాత్రం కష్టమే. అందుకే, పవర్ ప్లే అత్యంత కీలకమని భావించా. బౌలర్‌ను బట్టి కాకుండా పిచ్ ఎలా ఉందనేది అంచనా వేసి బ్యాటింగ్ చేశా. బౌలర్ పేస్‌ను ఉపయోగించుకొని ఫ్లైట్ లెగ్, ఫ్రంట్ మ్యాన్ పైపు షాట్లను కొట్టా. గత రెండు మ్యాచుల్లో బంతిని బలంగా బాదేందుకు ప్రయత్నించాం. కానీ, ఇప్పుడు మాత్రం బ్యాటింగ్‌లో మార్పు చేసుకొని ఆడా. ఇక వన్‌డౌన్‌లో రావాలనేది కోచ్‌ల నిర్ణయం. వారే సూచించారు. నేను ఎక్కడైనా బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమే" అని నితీశ్ వెల్లడించాడు.

అప్పుడూ ఇలానే సీఎస్కేకు ఓటమి..

ఐపీఎల్‌లో చెన్నైతో ఇప్పటివరకు రాజస్థాన్ 30 మ్యాచ్‌లు ఆడింది. 2020 నుంచి తలపడిన 9 మ్యాచుల్లో సీఎస్కే ఏడింట్లో గెలవగా.. రాజస్థాన్ రెండు విజయాలను సమాడు చేసింది. 2023 సెపాక్‌లో సీఎస్కే ఓడిపోగా.. ఇప్పుడు గువాహతీలోనూ పరాజయం ఎదురైంది. రెండు సందర్భాల్లోనూ క్రీజ్‌లో ధోనీ, జడేజా ఉండటం.. సందీప్ శర్మ చివరి ఓవర్ వేయడం గమనార్హం. అప్పుడు (2023లో) చివరి ఓవర్‌లో 21 పరుగుల అవసరం కాగా.. 3 పరుగుల తేడాతో రాజస్థాన్ గెలిచింది. ఇప్పుడు 20 పరుగుల చేయాల్సిన తరుణంలో చెన్నై 13 రన్స్ మాత్రమే చేసి 6 పరుగుల తేడాతో ఓడింది.

ప్రధాన జాతీయ రహదారి నుండి విమాన రహదారి, సముద్ర (బీచ్) రహదారి

చరణ్ గ్రూప్ కోస్టల్ కారిడార్ నూతన వెంచర్

ఉగాది పర్వదినాన నూతన బ్రోచర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- దిన దినాన అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో చరణ్ గ్రూప్ కోస్టల్ కారిడార్ అనే నూతన వెంచర్ కు చరణ్ గ్రూప్ అధినేత వేముల పరంధామయ్య నాయుడు శ్రీకారం చుట్టారు. ఉగాది పర్వదిన సందర్భంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించి, తమ సిబ్బంది మరియు కొనుగోలుదారుల మధ్య ఆయన నూతన వెంచర్ బ్రోచర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన వెంచర్ పది ఎకరాల విస్తీర్ణంలో సువిశాలమైన రోడ్లు, డ్రైనేజీలు మరియు ఆహ్లాదకరమైన వాతావరణంతో నిండి ఉన్న ఈ నూతన వెంచర్ కు శ్రీకారం చుట్టామన్నారు. రానున్న రోజుల్లో విశాఖలో స్థిరపడే ప్రజలకు అతి తక్కువ ధరకే ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని, సామాన్యులను దృష్టిలో పెట్టుకొని ఈ పోటీ ప్రపంచంలో అతి తక్కువ ధరకు ఇంద్ర స్థలాలను ఇస్తున్న ఏకైక సంస్థ తమ సంస్థ చరణ్ గ్రూప్ అని ఆయన అన్నారు. ఇక్కడ ప్లాట్ లో కొనుగోలు చేసిన వినియోగదారులకు మంచి ప్రయోజనాలు ఉన్నాయని 6 కిలోమీటర్ల దూరంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, అర కిలోమీటర్ల దూరంలో బీచ్ కోస్టల్ కారిడార్, కిలోమీటరు దూరంలో ఐంజనీరింగ్ కళాశాల పీటన్నిటికీ దగ్గరలో ఉన్న వెంచరని ఆయన అన్నారు. అంతే కాకుండా మరికొన్ని రోజుల్లో వెంచర్కు అనుకొని 80 అడుగుల రోడ్డుకు ప్రభుత్వం ఆమోదం జరిగింది త్వరలోనే రోడ్డు పనులు జరుగునన్నాయని తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణ అనంతరం రికార్డు స్థాయిలో 40% శాతం స్థలాలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యాలయం ప్రధాన మేనేజర్ పద్మావతి,చరణ్ గ్రూప్ డైరెక్టర్లు జి నాని, శ్యామ్ సుందర్రావు, సాగర్ బాబు, ఏవీఎస్, కిరణ్, గంతిన శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మహేష్, తదితర డైరెక్టర్లు, మేనేజర్ సురేష్ నాయుడు, వంశీ చక్రధర్ ,భారత,బోలెం నాయుడు, సాయి తదితర సిబ్బంది, కొనుగోలుదారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీత ఉత్తమ ఆదర్శ రైతు కు సన్మానం చేసిన అనకాపల్లి ఎం.పీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం కందెవరం గ్రామానికి చెందిన అప్పలనాయుడుకి ఇటీవలే ఢిల్లీలో జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వారు అందించిన 'ఐసీఆర్ ఇన్నోవేటివ్ ఫార్మర్' అవార్డు పొందిన సందర్భంగా అనకాపల్లి ఎం.పీ క్యాంపు కార్యాలయంలో వెలమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో రైల్వే స్థాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ దుశ్శలవతో సత్కరించి వారికి పుష్పగుచ్చం, ఫలాలు అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీ.ఎం రమేష్ గారు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా మినాళ్ళ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ రైతులకు సాగులో మెలకువలు చెబుతున్న అప్పలనాయుడు గారి నేటి యువతరానికి ఎంతో ఆదర్శం అని వారి యొక్క సేవలు నేటి యువత వినియోగించుకోవాలని పేర్కొన్నారు. మన అనకాపల్లి జిల్లా నుంచి ఉత్తమ ఆదర్శ రైతుగా గుర్తించినందుకు గాను ఐసీఆర్ బృందానికి మరియు శాస్త్రవేత్తలకు ఆచార్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వెలమా ఫౌండేషన్ ప్రముఖులు ఐసిఆర్ ఇన్నోవేటివ్ ఫార్మర్ పురస్కారానికి కెవికె శాస్త్రవేత్తలు సిఫార్సు చేసినందుకుగాను సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఢిల్లీలో అందించిన అవార్డును సి.ఎం రమేష్ చేతుల మీదుగా తీసుకోవాలని అప్పలనాయుడు కోరికను మన్నించి సంఘం సభ్యులను ఆహ్వానించి అప్పలనాయుడుని ఘనంగా సన్మానించిన పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కి సత్కరించి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, గాదె శ్రీనివాస్ వెలమ ఫౌండేషన్ చైర్మన్ ఎం.వి.ఆర్ మూర్తి, కార్యదర్శి సత్యనారాయణ రాజు, గౌరవ అధ్యక్షులు విజయ నాయుడు ,నై సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ లో ప్లేట్‌లెట్స్ కాంపోనెంట్ యూనిట్

- ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- రక్తదానానికి ముందుకు రావాలని పిలుపు
- రెడ్‌క్రాస్ ద్వారా అందుబాటులో మరిన్ని సేవలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్):- స్థానిక రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులో ప్లేట్‌లెట్స్ కాంపోనెంట్ యూనిట్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. బ్లడ్‌బ్యాంకును ఆధునీకరించి, సిఎస్ఆర్ నిధులు రూ.76.01 లక్షలతో ఏర్పాటు చేసిన ప్లేట్‌లెట్స్ యూనిట్‌తో బాటు, ఎస్‌డిపి యూనిట్‌ను కూడా రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి సోమవారం ప్రారంభించారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఈ నిధులను రెడ్‌క్రాస్‌కు సమకూర్చింది. రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలను మంత్రి తెలుసుకున్నారు. బ్లడ్‌బ్యాంకులో ఉన్న ఆధునిక యంత్రసామగ్రిని మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. వాటి పనితీరును తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సేవలను ప్రశంసించారు. ప్రపంచవ్యాప్తంగా రెడ్‌క్రాస్ విశేషమైన సేవలను అందిస్తోందని కొనియాడారు. అవసరమైన వారికి రక్తాన్ని అందించడంతోపాటు, బ్లడ్ డోనర్స్‌ను సమకూర్చడం తదితర అనేక రకాల విశ్వజ్ఞ సేవలను కూడా రెడ్‌క్రాస్ నిర్వర్తిస్తోందని చెప్పారు. కాంపోనెంట్ యూనిట్ ద్వారా ఉమ్మడి జిల్లాలకు పూర్తి రక్తంతోపాటు, ప్యాకెడ్ రెడ్ బ్లడ్‌సెల్స్, ఫ్రెష్ ఫ్రోజెన్ ప్లాస్మా, ప్లేట్లెట్స్, క్రయోప్రెసిపిటేట్, సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. రెడ్‌క్రాస్‌లో పనిచేస్తున్న వారు కూడా సేవాగుణంతో తమ విధులను నిర్వర్తిస్తున్నారని అభినందించారు. మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి, జిల్లాలో రక్తం కొరతను నివారించేందుకు కృషి చేయాలని కోరారు. రక్తదానంపై పట్టణాల్లో కొంతమేరకు అవగాహన ఉంది, గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవగాహన కల్పించాల్సిన అచసరం ఉంది అభిప్రాయపడ్డారు. ఆరోగ్యవంతులంతా ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని సూచించారు. యువత పెద్ద ఎత్తున రక్తదానానికి ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిఎండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, డిప్యూటీ డిటిఓ డాక్టర్ కె.రాణి, సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, రెడ్‌క్రాస్ ఫ్రైర్మన్ కెఆర్‌టి ప్రసాదరావు, కార్యదర్శి కె.సత్యం, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జెకె నాయుడు, జిల్లా ప్రతినిధులు డాక్టర్ అశోక్, డాక్టర్ వెంకట్, డాక్టర్ రెంక శ్రీనివాస్, ఖాదర్ వలిబాబా దర్గా పీఠాధిపతి డాక్టర్ ఎండి ఖలీలుల్లా షరీఫ్, టిడిపి సీనియర్ నాయకులు విల్లా విజయకుమార్, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు కంచి వెంకటరమణ, పొగరి విశ్వేశ్వరరావు, ఎన్ఎస్ ఎస్ ఎస్ విజర్ ఎం రాజు, డాక్టర్ వేణుగోపాలరెడ్డి, డి.సూర్యారావు, ఎస్.కోట్ ట్రాంప్ ఫ్రైర్మన్ డాక్టర్ ఎం.వరలక్ష్మి, డాక్టర్ నవీన్, ఇంకా రెడ్ క్రాస్ ప్రతినిధులు శివకుమార్, బొడ్డేపల్లి రామకృష్ణ, సత్యం, రాము, టి.బాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు.

విశాఖ ఫుడ్‌కోర్ట్‌లో లోకేశ్, జైషాల సందడి

విశాఖపట్నం (పీఎంపాలెం), (విశాఖ సమాచారమ్):- విశాఖ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్ ముగిసిన అనంతరం దగ్గరలో ఉన్న ఓ ఫుడ్‌కోర్ట్‌లో మంత్రి లోకేశ్, ఐసీసీ ఛైర్మన్ జైషా, టీసీసీఐ అధ్యక్షులు రోజర్‌బిన్నీ సందడి చేశారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో జైషా నగరంలో ఎక్కడైనా ఏరీ ఆహారం (స్ట్రీట్‌ఫుడ్) తినాలన్న కోరికను బయట పెట్టారు. దీంతో ఆయనకు ఇక్కడి రుచులను పరిచయం చేసేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని లోకేశ్ అధికారులను ఆదేశించారు.

స్వయంగా ఏదైనా ఫుడ్‌కోర్ట్‌కు వెళ్లామని చెప్పడంతో అధికారులు టీస్‌రోడ్డులో పలు రిసార్టులు ఎంపిక చేశారు. ఎక్కడికో వద్దని దగ్గరలో ఏమైనా ఉన్నాయా అని మంత్రి అడగడంతో స్టేడియం ఎదురుగా ఎస్ఎఫ్ఎస్ ఫుడ్‌కోర్ట్ ఉందని చెప్పారు. అక్కడికే వెళ్లాలని నిర్ణయించుకున్న మ్యాచ్ తర్వాత వారంతా కలిసి నేరుగా ఫుడ్‌కోర్ట్‌కు వెళ్లారు. సుమారు అరగంటకు పైగా అక్కడే గడిపి చాట్, పాప్‌బజ్జీ రుచి చూసి అంతా కలిసి టీ తాగారు. అనంతరం ఫుడ్‌కోర్ట్ ఉద్యోగులు, సిబ్బందితో కలిసి సరదాగా ఫొటో దిగారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, For advertisements (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77390.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.